


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

శనివారం 16 ఆగష్టు 2025 పేజీలు 8

## కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా సాధనలో రాజీ పడబోం



### - పాలమూరు ప్రగతికి పునరంకితమౌదాం
### - పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు

**మహబూబ్‌నగర్ బ్యూరో, మేజర్‌న్యూస్:** తెలంగాణ మాగాణీలకు చివరి ఆయకట్టు వరకు సాగునీరు ఇచ్చే ప్రణాళికలతో పెండింగ్ ప్రాజెక్టులను లక్ష్యాలు నిర్దేశించుకుని పూర్తి చేస్తున్నాం. కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటాల సాధనలో రాజీ పడబోం అని రాష్ట్ర ఎక్సైజ్ టూరీజం శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. గత పాలకుల నిర్లక్ష్యంతో జరిగిన నష్టాన్ని భర్తీ చేస్తూనే... శాశ్వత హక్కుల సాధనలో విజయం సాధించేలా మన ప్రభుత్వం వ్యూహాత్మక ప్రణాళికతో పని చేస్తుందని ఆయన వెల్లడించారు. స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా శుక్రవారం మహబూబ్‌నగర్ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన ప్రసంగం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల మేరకు ఆరు నూరైన ఆరు గ్యారెంటీలను అమలు చేసి తీరుతాము అని వాగ్దానం చేశారు. ప్రజా పాలనలో భాగంగా అర్హులందరికి రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇండ్లు పట్టాలు ఇస్తాము అని తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధిలో అన్ని వర్గాల ప్రజలు, అధికారుల, ప్రజా ప్రతినిధులు, మీడియా సహకారంతోనే పాల మూరు అభివృద్ధి పునరంకితమౌదామని ఆయన పిలుపునిచ్చారు. 2047 నాటికి భారత దేశ ముఖచిత్రాన్ని మార్చే గేమ్ ఛేంజర్ పాత్రలో తెలంగాణ కీలకంగా ఉండాలన్న సంకల్పం





మిగతా 2లో

## పేట జిల్లా సర్వతో ముఖాభి వృద్ధికి కంకణబద్ధులం కావాలి

### - మంత్రి శ్రీహరి పిలుపు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా సర్వతో ముఖాభివృద్ధికి అందరం కంకణ బద్దులం కావాలని ప్రగతి బాటలో కలిసి నడవాలని రాష్ట్ర మత్స్య,పాడి పరిశ్రమ, క్రీడలు యువజన శాఖా మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి పిలుపు నిచ్చారు.శుక్రవారం నారాయణపేట కలెక్టరేట్ ప్రాంగణంలో 79వస్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రివర్యులు డా. వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు పర్ణిక రెడ్డి, జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, జిల్లా పోలీసు అధికారి యోగేష్ గౌతం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీహరి ప్రసంగిస్తూ భారత స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరులకు ఘననివాళులు అర్పిస్తున్నాననీ అన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని భారతదేశం లోనే కాకుండా, ప్రపంచస్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు ముఖ్యమం త్రి రేవంత్ రెడ్డి నాయక త్వంలో రాష్ట్ర ప్రభుత్వం 'తెలంగాణ రైసింగ్ %-% 2047 విజన్' ఆధారంగా అభివృద్ధి పథంలో దృఢంగా ముందుకు సాగుతోందని అన్నారు. ఈ విజన్‌లో పేదల సంక్షేమం, సమగ్ర ప్రజా పాలసీలు, ప్రపంచ స్థాయి మౌలిక వసతుల అభివృద్ధి, పారదర్శక సుపరిపాలన ఈ నాలుగు ప్రధాన లక్ష్యాలకు ప్రాధాన్యం ఇవ్వబడిందనీ పేర్కొన్నారు. ఈ లక్ష్యాల సాధనకు

మిగతా 2లో

# మువ్వన్నెల సంబురం

## గతపాలకుల పాపాలు శాపాలయ్..

### - ముఖ్యఅతిథిగా ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ జి చిన్నారెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోనీ పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ భారతదేశ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి చిన్నారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైజాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ భదావత్ సంతోష్, ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథలతో కలిసి పరేడ్ గ్రౌండ్లో పోలీస్ వాహనంపై తిరుగుతూ ప్రజలకు అభివాదం చేశారు. కార్యక్రమంలో నాగర్ కర్నూలు ఎంపీ టీపీసీసీ క్రమశిక్షణ సంఘం చైర్మన్ మల్లు రవి, ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్‌రెడ్డి లతోపాటు అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవసహాయం పాల్గొన్నారు. వివిధ పాఠశాలల విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. గత పాలకుల పాపాలు శాపాలైనా!



2లో

## భారత స్వాతంత్ర పోరాటం యావత్ ప్రపంచానికే ఆదర్శం

### - శాసనమండలి చీఫ్ విప్, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి

**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వనపర్తి జిల్లాలోని ఐ.డి.ఓ.సి ప్రాంగణంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాల పై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. స్వాతంత్ర సమరయోధుల కుటుంబ సభ్యులను శాలువా తో సత్కరించారు. వేదికపై

మిగతా 2లో







## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్లో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. ముఖ్య అతిథిగా ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు (క్రీడా వ్యవహారాలు) ఎ.పి. జితేందర్ రెడ్డి పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజల సంక్షేమం అభివృద్ధి ధ్యేయంగా ప్రభుత్వ పాలన కొనసాగుతుందని అన్నారు. ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు వివరాలను తన సందేశం ద్వారా తెలియజేస్తూ,భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శమని, స్వాతంత్ర్యం తరువాత పేదరికం, అసమానతలు,అస్పృశ్యతపై పోరాటం ప్రారంభించి ప్రజాస్వామ్య పునాదులు వేసినట్లు

మిగతా 2లో

## పేట జిల్లా సర్వతో ముఖాభి వృద్ధికి కంకణబద్ధులం కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వెల్ఫేర్ అండ్ సోషల్ జస్టిస్ పాలసీ, గ్రీన్ ఎనర్జీ పాలసీ, ఇన్ఫ్రా ఇండస్ట్రియల్ పాలసీ, టూరిజం పాలసీ వంటి ముఖ్య విధానాలను ప్రభుత్వం ఇప్పటికే సిద్ధం చేసిందని తెలిపారు. ఈ విజన్ డాక్యుమెంట్ భవి ష్యత్తులో తెలంగాణ రూపు రేఖలను సమూలంగా మార్చబోతుందన్నారు. ఆడబిడ్డల సాధికారత, రైతులకు రుణమాఫీ, నిరుపేదలకు సన్నబియ్యం, ఎస్సీ వర్గీకరణ ద్వారా సామాజిక న్యాయం, యువతకు ఉపాధి అవకాశాలు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, హైదరాబాద్‌కు అంతర్జాతీయ హంగులు ు ఇవన్నీ ప్రజల సంక్షేమం, రాష్ట్ర అభివృద్ధి కోసం ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాలన్నారు. నారాయణపేట జిల్లా సర్వతోముఖాభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కంకణబద్ధులం కావాలనీ అభివృద్ధి కొనసాగ డానికి శాంతి భద్రతలు అత్యంత అవసరం అని అన్నారు. ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తిస్తున్న జిల్లా పోలీసు యంత్రాంగానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. జిల్లా అభివృద్ధికి కృషి చేస్తున్న తెలంగాణ ఉద్యమకారులు, ప్రజా ప్రతి నిధులు, జిల్లా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికే యులు, ప్రజలందరికీ నా హృదయపూర్వక ధన్యవా దాలు తెలిపారు. రాష్ట్ర సాధన కోసం ప్రాణాలర్పిం చిన అమరులకు ఘన నివాళులు అర్పించారు. "జిల్లా ప్రగతికి అందరం పునరంకితమై, రాష్ట్రాన్ని కొత్త శిఖరాలకు తీసుకెళ్దాం" అంటూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ప్రజా ప్రతిని ధులు,వివిధ శాఖల అధికారు లు, పాత్రికేయులు జిల్లా ప్రజలు పాల్గొన్నారు. కాగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన వివిధ శాఖల అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేశారు.

## గతపాలకుల పాపాలు శాపాలయ్..

(మొదటి పేజీ తరువాయి)



జాతీయ పతాకావిష్కరణ అనంత రం ముఖ్యఅతిథి డాక్టర్ జి చిన్నారెడ్డి సందేశమిస్తూ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశామని ఆర్థిక పరిస్థితి సహకరించక పోయిన, గతపాల కుల పాపాలు శాపాలయ్ వెంటాడు తున్న రైతుల విషయంలో రాజీ పడలేదని తెలంగాణ రైతులను రుణ విముక్తి చేసి దేశంలో అత్యధిక పంట పండించే దిశగా ప్రోత్సహించామని అన్నారు. జిల్లా ప్రగతికి సంబంధించి ఆయన మాట్లాడుతూ నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇప్పటివరకు 6 కోట్ల 57 లక్షల 12 వేల మంది మహిళలు మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం సౌకర్యం వినియోగించుకున్నారని లక్ష 108 గృహ వినియోగదారులకు ఉచిత కరెంటు ఇవ్వడం జరిగిందని అన్నారు. రైతు భరోసాక్షి కింద 4,640 కోట్ల 88 లక్షల రూపాయలు 3 లక్షల 6వేల మంది రైతుల ఖాతాలలో జమ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇప్పటివరకు 68 వేల 470 కొత్త రేషన్ కార్డులు ఇవ్వడం జరిగిందని 74, 593 మందిని పాత కార్డులలో అదనంగా చేర్చినట్లు వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ అభివృద్ధి సహకార సమాఖ్య లిమిటెడ్ ద్వారా జిల్లాలో రెండు సీతలీకరణ కేంద్రాలు ,ఏడు మినీ సీతలీకరణ కేంద్రాలు 24 గ్రామాల ద్వారా రోజుకు 88,292 లీటర్ల పాల సేకరణ చేస్తూ రాష్ట్రంలో నాగర్ కర్నూల్ జిల్లా రెండవ స్థానంలో నిలిచిందని అన్నారు. స్త్రీ నిధి ద్వారా 2025బి 26 సంవత్సరానికి ఇప్పటివరకు 659 స్వయం సహాయక సంఘాలలోని 1,845 సభ్యులకు 20 కోట్ల 50 లక్షల రూపాయల రుణ సదుపాయం కల్పించినట్లు చిన్నారెడ్డి తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలోనే ఐదవ అతిపెద్ద పెద్దపులుల అభయారణ్య రక్షిత ప్రాంతము జిల్లాలో రెండు లక్షల 55వేల హెక్టారులో విస్తరించి ఉందని 20 25 సంవత్సరం పులుల గన న ప్రకారం 34 పెద్ద పులులు ,దాదాపు 200 కు పైగా చిరుతపులులు ,ఇతర శాకాహార జంతువులు రెండు వందల రకాల పక్షులను గుర్తించినట్లు వెల్లడించారు. స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని నిర్వహించిన యువజన ఉత్సవాలలో భాగంగా రాష్ట్రస్థాయిలో జానపద నృత్యం విభాగంలో నాగర్ కర్నూల్ జిల్లాకు చెందిన రామస్వామి బృందం మొదటి స్థానంలో గెలుపొందిందని న్యూఢిల్లీలో జరిగిన జాతీయస్థాయి యువజన ఉత్సవాలలో తెలంగాణ రాష్ట్రం తరపున పాల్గొనడం జరిగిందని తెలిపారు. రాష్ట్రస్థాయి చీఫ్ మినిస్టర్ కప్ 20 24 పోటీలలో నాగర్ కర్నూల్ జిల్లా ఒక బంగారు ,4 రజతం ,5 కాంస్య పతకాలతో మొత్తం 10 పథకాలు గెలిచినట్లు ఆయన వెల్లడించారు.

## పాఠశాల విద్యార్థులకు ల్యాప్ టాప్స్ వితరణ



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్:** మండలపరిధిలోని కురుమూర్తి గ్రామం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాఠశాల విద్యార్థులకు ఏ వన్ విద్యను అభ్యసించుటకు గాను 3 ల్యాప్ టాబ్స్ కావాలని గ్రామ పెద్దలు మరియు యువకుల దృష్టికి తీసుకురాగా శ్రీ కురుమూర్తి స్వామి బోర్ వెల్స్ యజమాని అయినటువంటి మద్రిపల్లి రాజు యాదవ్ వెంటనే స్పందించి 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా తన వంతుగా మూడు కంప్యూటర్స్ శుక్రవారం గ్రామ ప్రజల సమక్షంలో అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మరియు యువకులు పాల్గొన్నారు.

## కృష్ణా, గోదావరి జలాల్లో మన వాటా సాధనలో రాజీ పడబోం

(మొదటి పేజీ తరువాయి)



మాది. ఆ సంకల్పానికి దార్శనిక పత్రమే 'తెలంగాణ రైజింగ్ 2047'. 2035 నాటికి ఒక ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను మార్చే మహత్తర లక్ష్య పత్రంగా తెలంగాణ రైజింగ్ 2047 ఉంటుంది. ఇది మన ప్రజాస్వామ్య భారతానికి 79వ పండుగ రోజు. ఈ స్వాతంత్ర్య దినోత్సవంలో భాగస్వాముల మవుతున్నందుకు మనమందరం సంబుర పడాల్సిన రోజు అని అన్నారు. ఈ ఏడాది జూలై 14 నుంచి రాష్ట్రం వ్యాప్తంగా నూతన రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించాం. పదేళ్ల తర్వాత చేతిలో రేషన్ కార్డుతో... రేషన్ షాపుల వద్ద సందడి కనిపిస్తోంది. గత ఏడాది ఇదే ఆగస్టు 15న రైతు రుణమాఫీకి శ్రీకారం చుట్టాం. రాష్ట్రంలోని 25.35 లక్షల మంది రైతులకు, రూ.20,616 కోట్ల రుణమాఫీ చేసి ఈ దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రాయని కొత్త చరిత్ర రాశాం. ఆర్థిక పరిస్థితి సహకరించకపోయినా, గత పాలకుల పాపాలు శాపాలై వెంటాడుతున్నా... రైతుల విషయంలో రాజీ పడలేదు. స్థానిక సంస్థలలో...విద్యా, ఉద్యోగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించే బిల్లులను ఈ ఏడాది మార్చి 17న రాష్ట్ర శాసనసభ ఆమోదించింది. ప్రజా ప్రభుత్వం బాధ్యతలు స్వీకరించిన 48 గంటల్లోనే మహాలక్ష్మి పథకం కింద ఆడబిడ్డలకు ఆర్టీసీలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించాం. ఈ పథకం కింద ఆడబిడ్డలకు రూ.6,790 కోట్లు ఆదా అయ్యింది. ఇటీవలే 200 కోట్ల జీరో టికెట్ల మైలురాయిని దాటడం మా విజయాలలో మరో మైలురాయి. రాష్ట్రంలో ఆడబిడ్డల సంక్షేమం, అభివృద్ధి కోసం మా ప్రభుత్వం మొత్తంగా 46,689 కోట్లు సమకూర్చింది.

**మహాలక్ష్మిపథకం:** కొత్త ప్రభుత్వం అధికారం చేపట్టి 2023 డిసెంబర్ 9వ తేదీ నుంచి మహాలక్ష్మి పథకాన్ని అమలుచేసింది. జిల్లాలో ఇప్పటికి దాదాపు 2.28 కోట్ల మంది మహిళలు ఈ పథకాన్ని వినియోగించుకున్నారు. దీని ద్వారా మహిళలకు 106 కోట్ల రూపాయల లబ్ధి చేకూరింది.

**రూ. 500కే గ్యాస్ సిలిండర్:** తెలంగాణ ప్రభుత్వం ప్రజాపాలనలో భాగంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇవ్వడం జరుగుతుంది. ఇప్పటి వరకు మహాలక్ష్మి పథకం క్రింద అర్హులైన 1,02,658 వినియోగదారులకు 3.85 లక్షల గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగింది. దీనికి గాను ప్రభుత్వం 11 కోట్లు రూపాయల సబ్సిడీ అందించింది. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు : ఆరు గ్యారంటీలలో భాగంగా గృహజ్యోతి కార్యక్రమం కింద 200 యూనిట్లలోపు విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తోంది. మహబూబ్ నగర్ జిల్లాలో ఇప్పటి వరకూ 1,32,144 కుటుంబాలకు జీరో బిల్లులు జారీచేయడం జరిగింది. ఈ పథకం కింద ఇప్పటివరకూ ప్రభుత్వం 54 కోట్ల రూపాయల సబ్సిడీ అందజేసింది.

**ఇందిరమ్మ ఇళ్ళు :** నిరుపేదలు ప్రతి ఒక్కరికీ సొంత ఇంటి కల నిజం చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ఈ లక్ష్యాన్ని సాధించే క్రమంలో ఇందిరమ్మ ఇళ్ళ పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తోంది. ఈ పథకం కింద ప్రతి నియోజకవర్గంలో 3,500 గృహాలు నిర్మించడం జరుగుతుంది. జిల్లాలో ఇప్పటివ రకు 11,035 ఇండ్లు 552 కోట్ల రూపాయల అంచనా విలువతో మంజూరుచేశాం. ఇప్పటివ రకు 6,568 ఇండ్ల పనులు మొదలయ్యాయి. వాటిలో 2,052 ఇండ్ల బేస్మెంట్ లు, 292 గోడలునిర్మాణం,123 స్లాబులు పూర్తయ్యాయి.

**వ్యవసాయ శాఖ :** రైతుభరోసా పథకంలో భాగంగా యాసంగి 2024-25 సీజనుకు గాను జిల్లాలోని మొత్తం 1,88,836 మంది రైతులకు రూ.161 కోట్లు, వానాకాలం 2025 సీజనుకు గాను 2,14,929 మంది రైతులకు 243 కోట్ల రూపాయలు రైతుల బ్యాంకు ఖాతాలలో జమ చేయడం జరిగింది. రైతు భీమా పథకం క్రింద ప్రమాదవశాత్తు ఏదైన కారణం చేత చనిపోయిన 876 మంది రైతుల నామినీ ఖాతాలలో రూ.44 కోట్లు జమ చేయడం జరిగింది. జిల్లాలో 2024 పంటల ఋణమాఫీకి సంబంధించి అర్హులు అయిన 76,385 మంది రైతులకు 597 కోట్ల రూపాయలు పంటల ఋణమాఫీ చేయడం జరిగినది.

**పౌరసరఫరాల శాఖ :** జిల్లాలో ఒక్కొక్కరికి 6 కిలోల చొప్పున 2,52,191 కార్డులకు 5,612 టన్నులు బియ్యం రేషన్ దుకాణాల ద్వారా పంపిణీ చేస్తున్నా జిల్లాలో 21,318 కొత్త రేషన్ కార్డులు మంజూరు చెయ్యడంతో పాటు 53,925 కార్డులలో 91,040 కుటుంబ సభ్యులను చేర్చడం జరిగింది. జిల్లాలో 189 వరి కొనుగోలు కేంద్రాల ద్వారా 32,099 మంది రైతుల నుంచి 1,61,746 మెట్రిక్ టన్నుల వడ్లు కొనుగోలు చేయడం జరిగింది. దీనికి గాను 375 కోట్ల 25 లక్షల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరిగింది. జిల్లా అభివృద్ధిలో భాగస్వాములైన ప్రజలకు, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు, శాంతి భద్రతలనిర్వహణకు అహర్నిశలు కృషిచేస్తున్న పోలీసు యంత్రాంగానికి, వైద్యులకు, పారిశుద్ధ్య కార్మికులకు, పత్రికా విలేఖరులకు మరియు ఎలక్ట్రానిక్ మీడియా సిబ్బందికి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ జిల్లాను అభివృద్ధి పథంలో నిలపడానికి మీ అందరి సహకారాన్ని కోరుతున్నాను. ఈ వేడుకల్లో మహబూబ్‌నగర్ ఎం.పి. డి.కె. అరుణ, స్థానిక శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస రెడ్డి, జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ఎస్.పి.డి. జానకి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వివిధ శాఖలు శకటాలు ఏర్పాటు చేసాయి. విద్యార్థుల విన్యాసాలు అలరించాయి. ఉత్తమ సేవకులకు ప్రశంసపత్రాలు అందజేశారు.

## త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి ప్రభుత్వ సలహాదారు ఎ.పి.జితేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. 70 ఏళ్లుగా ప్రజల ఆహార భద్రత కోసం పి.డి.ఎస్ వ్యవస్థ భరోసా ఇస్తోందని,ఉగాది నుండి "సన్న బియ్యం" పంపిణీ ప్రారంభించబడిందని తెలిపారు. జూన్, జూలై, ఆగస్ట్ లో 1,64,357 రేషన్ కార్డుదారులకు 11,163 మెట్రిక్ టన్నుల ఉచిత రేషన్ సన్న బియ్యాన్ని పంపిణీ చేసినట్లు తెలిపారు. జూలై 14 నుండి కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభించి, పదేళ్ల తర్వాత రేషన్ షాపుల వద్ద సందడి మొదలైందని తెలిపారు. రైతు సంక్షేమంలో 58,113 మంది రైతులకు 513 కోట్ల 99 లక్షల రూపాయల పంట రుణమాఫీ చేయడం జరిగిందని తెలిపారు. "ఇందిరమ్మ రైతు భరోసా" పథకం కింద ఎకరాకు 12,000 రూపాయల పెట్టుబడి సాయం అందించారని,జూన్ 16న ప్రారంభించి 9 రోజులలో 9,000 కోట్ల రూపాయలు రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు తెలిపారు. జిల్లాలో 2025-26 వ వానాకాలంలో 1,69,299 మంది రైతులకు 268 కోట్ల 84 లక్షల రూపాయలు నేరుగా ఖాతాల్లో జమ చేసినట్లు, జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖలలో పని చేసి ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. ఐడీఓసీలో పథకావిష్కరణ గావించిన జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్. అంతకు ముందు జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా అధికారులతో కలసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి,స్వాత్రంత్ర సమర యోధులకు ఘనంగా నివాళు అర్పించారు. ఈ కార్యక్రమంలో గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, అలంపూర్ శాసనసభ్యులు విజయుడు, జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్, జిల్లా ఎస్పీ శ్రీనివాస రావు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు, ఆర్డీవో అలివేలు,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నీలి శ్రీనివాసులు, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు వివిధ శాఖల జిల్లా అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భారత స్వాతంత్ర పోరాటం యావత్ ప్రపంచానికే ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, ఎస్పీ గిరిధర్ రావుల, వనపర్తి శాసనసభ్యులు తుడి మేఘా రెడ్డి, దేవరకద్ర శాసనసభ్యులు జి. మధుసూదన్ రెడ్డి, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు యాదయ్య, హాజరయ్యారు. అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు పాఠశాలలవిద్యార్థుల ద్వారా నిర్వహించిన సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. అదేవిధంగా, వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్టాల్సును ముఖ్య అతిథి మహేందర్ రెడ్డి, కలెక్టర్, ఎమ్మెల్యేలతో కలిసి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంసా పత్రాలు అందజేసారు. జిల్లాలోని మెప్మామహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ రుణాలకు సంబంధించిన రూ.10.08 కోట్ల చెక్కును అందజేశారు. గత విద్యా సంవత్సరంలో ఉత్తమ మార్కులు సాధించిన పదవ తరగతి విద్యార్థులు గోరంట్ల నిఖిల్ కుమార్ (జడ్.పి.హెచ్.ఎస్ తిప్పడం పల్లి), కావలి జానకిరామ్ ( టీజీఎంఎస్ పెబ్బేరు), మద్దెల వైష్ణవి ( జడ్పీహెచ్ఎస్ పాలెం), తుళ్ల నందిని ( కేజీబీవీ చిన్నంబావి)లకు ఒక్కొక్కరికి రూ. పదివేల చెక్కును అందజేశారు. అదేవిధంగా ఇంటర్ సెకండియర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ఆర్. రవి నాయక్ ( టీజీఎమ్ఎస్ పెబ్బేరు ), మధుగాని కళ్యాణి (టీజీఎమ్ఎస్ పెబ్బేరు), కే నరేష్ (టీజీఎమ్ఎస్ ఘనపూర్), వి మౌనిక (టీజీఎమ్ఎస్ ఘనపూర్) లకు ఒక్కొక్కరికి రూ. పదివేల చెక్కును అందజేశారు. 79వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో అమరులైన అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ, ఇట్టి వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులకు, పార్లమెంట్ సభ్యులకు, శాసన మండలి సభ్యులకు, శాసన సభ్యులకు, కలెక్టర్‌కి, అదనపు కలెక్టర్లకు, జిల్లా న్యాయమూర్తులకు, జిల్లా ఎస్పీ, ఇతర ప్రజాప్రతినిధులకు, వివిద శాఖల జిల్లా అధికారులకు, విద్యార్థులకు, ప్రింట్ %డ% ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు, పుర ప్రముఖులకు నా హృదయ పూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. గాంధీజీ సారథ్యంలో సాగిన భారత స్వాతంత్ర్య పోరాటం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని, అహింసే అస్త్రంగా మహా సంగ్రామాన్ని గెలిచి ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిందన్నారు. పజలందరికీ మరోసారి భారత స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వీరా రెడ్డి, డీఎస్పీలు, జిల్లా అధికారులు, వనపర్తి మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మార్కెట్ కమిటి చైర్మన్ ప్రమోదిని, ఇతర ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, సిబ్బంది, చిన్నారులు, ప్రజలు, విద్యార్థులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

## గద్వాల రాజుల కోటపై త్రివర్ణ పతాక ఆవిష్కరణ



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: గద్వాల టౌన్ క్లబ్ ప్రాంగణంలోని కోటపై త్రివర్ణ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. సీనియర్ సిటిజన్ ఫోరం జిల్లా అధ్యక్షులు మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. మోహన్ రావు మాట్లాడుతూ "ఢిల్లీ ఎర్రకోటపై, హైదరాబాద్ గోల్కొండ కోటపై త్రివర్ణ పతాకాన్ని ఎగరేసే విధంగా, మన గద్వాల రాజుల కోటపై కూడా ప్రతి పంద్రాగస్టు, 26 జనవరి, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం వంటి ముఖ్య సందర్భాల్లో జెండా ఎగరవేయడం ఒక మంచి సంప్రదాయంగా కొనసాగాలని ఆశిస్తున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు సీనియర్ సిటిజన్స్, స్థానిక ప్రజలు పాల్గొని దేశభక్తి గీతాలతో కార్యక్రమాన్ని మరింత ఉత్సాహభరితంగా మార్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్లు టౌన్ క్లబ్ గౌరవ సభ్యులు బాధ్యులు పాల్గొనగా చిన్నారులు దేశభక్తి గీతాలతో సందర్శకులను అలరించారు.

## జిల్లా పరిషత్ హైస్కూల్‌లో టాపర్స్‌కు ఘన సత్కారం



ఊట్కూర్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మండల పరిధిలోని బిజ్వార్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యా సంవత్సరంలో పదవ తరగతి ఫలితాల్లో మెరిసిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. రైస్‌మిల్ హన్మిరెడ్డి అందించిన రూ.5,000, మీదిగేరి కనకప్ప జ్ఞాపకార్థం రూ.2,500, సప్పటి తిమ్మప్ప జ్ఞాపకార్థం రూ.2,500 %-% మొత్తం రూ.10,000 నగదు బహుమతులను టాపర్స్‌కు అందజేశారు. మొదటి స్థానం సాధించిన డి. కల్పనకు రూ.5,000, రెండో స్థానం జట్రం శ్రీనివాస్‌కు రూ.2,500, మూడో స్థానం ఎల్. అరుణ్‌కు రూ.2,500 చొప్పున పాఠశాల హెడ్‌మాస్టర్ కిషోర్ కుమార్, హన్మిరెడ్డి, రమేష్, నరేష్‌ల చేతుల మీదుగా ప్రదానం చేశారు. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజేతలను అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డ జర్నలిస్ట్ సత్యంను పరామర్శించిన బిజ్వారం ఎస్.తిరుమలేష్



మల్దకల్ మేజర్ న్యూస్: గురువారం రాత్రి 11 గంటల సమయంలో జర్నలిస్ట్ సత్యం వృత్తి రీత్యా ఫోటోగ్రాఫర్‌గా లత్తిపురం గ్రామంలో పెళ్లి కార్యక్రమంకి సంబంధించి ఫోటోషూట్ ముగించుకొని గద్వాల జిల్లాకేంద్రం నుండి స్వగ్రామం బిజ్వారంకు వస్తున్న సమయంలో గద్వాల నుండి పరుమాల స్టేజ్ మధ్యలో బాణాల షాప్ దగ్గర బైక్ పై డ్రైవింగ్ చేస్తున్న జర్నలిస్ట్ సత్యంకి ఎదురుగా అతివేగంతో వస్తున్న కారును తప్పించబోయి పక్కనే ఉన్నగుంతలో అదుపుతప్పి క్రిందపడి తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ప్రమాదంలో తలకు,చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. ఇదే రోడ్డు మార్గాన ఐజకు వెళ్తున్న ప్రజాపక్షం జర్నలిస్ట్ రాజు గమనించి నిస్సహాయ స్థితిలో ఉన్న జర్నలిస్ట్ సత్యంను లేపి స్పృహ వచ్చే వరకు అక్కడే ఉండి బిజ్వారం ఎస్.తిరుమలేష్‌కు ఫోన్ ద్వారా సమాచారం ఇవ్వడంతో తిరుమలేష్ వెంటనే ప్రమాద స్థలానికి చేరుకొని గాయపడ్డ సత్యంను గద్వాల పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లి అడ్మిట్ చేశారు. చికిత్స అనంతరం జర్నలిస్ట్ సత్యంను బిజ్వారం గ్రామంలోని తన నివాసానికి తీసుకువచ్చి మనోధైర్యం కల్పించారు.

## నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు దుస్తులు అందజేత




ధరూర్ మేజర్‌న్యూస్: ర్యాలంపాడు గ్రామంలో 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి గ్రామ నాయకులు బి.కృష్ణ శాంతన్న నడిగడ్డ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు ఉచితంగా దుస్తులను అందజేశారు. అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామారావు, మాజీ సర్పంచ్ తిమ్మన్న,ఉపసర్పంచ్ చిట్టెం రామిరెడ్డి మరియు పాఠశాల ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామిదేవస్థాన కార్యనిర్వహణాధికారిగా ఏ. దీప్తి



గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్: శ్రీ జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థాన కార్యనిర్వహణాధి కారి ఆర్. పురేందర్ కుమార్ శ్రీ జమ్ములమ్మ %c% పరశురామ స్వామి దేవస్థానమునకు బదిలీ పై వెళ్లగా, జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి దేవస్థానమునకు, ఏ. దీప్తి గ్రేడ్-1, కార్యనిర్వహణా ధికారిగా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగిస్తూ, కమీషనర్, దేవాదాయ- ధర్మాదాయ శాఖ, తెలంగాణ, హైదరాబాద్ ఉత్తర్వులు జారీ చేయగా, వారి ఉత్తర్వుల మేరకు ఏ. దీప్తి, జోగులాంబ ఆలయ కార్యనిర్వహణాధికారిగా బాధ్యతలు స్వీకరించారు.

## గద్వాల్ పిల్లిగుండ్ల కాలనీలో నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రారంభం



గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్: విద్యార్థుల సంక్షేమం కోసం అవసరమైన అన్ని సౌకర్యాలను అందిస్తూ, ప్రభుత్వం విద్యా రంగాన్ని అభివృద్ధి చేస్తోందని జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ తెలిపారు. గద్వాల్ కేంద్రంలోని పిల్లిగుండ్ల కాలనీలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను గద్వాల్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టి, విద్యార్థుల అభివృద్ధి, వారి భవిష్యత్తు కోసం కొత్త పాఠశాలలను ప్రారంభిస్తోందని తెలిపారు. గద్వాల్ వేగంగా అభివృద్ధి చెంది విస్తరిస్తున్న నేపథ్యంలో, పాఠశాలలకు దూరంగా ఉన్న ప్రాంతాల విద్యార్థుల సౌకర్యార్థం జిల్లాలో గుర్తించిన ఆరు ప్రదేశాల్లో ఒకటైన పిల్లిగుండ్ల కాలనీలో కొత్త పాఠశాలను ప్రారంభించామని తెలిపారు. రైట్‌టు ఎడ్యుకేషన్ చట్టం ప్రకారం ప్రతి రెండు కిలోమీటర్ల పరిధిలో పాఠశాల ఉండేలా చర్యలు తీసుకుంటున్నమని తెలిపారు. ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతున్న ఈ పాఠశాలకు త్వరలో ప్రభుత్వ నిధులతో శాశ్వత భవనం నిర్మించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. గద్వాల శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి మాట్లాడుతూ,79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం విద్యా వ్యవస్థ మరియు విద్యార్థుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించి, అవసరమున్న ప్రాంతాల్లో పాఠశాలలను ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గతంలోనే గద్వాల టౌన్ డబుల్ బెడ్‌రూం ఇళ్ల సమీపంలోని విద్యార్థులకు రవాణా సౌకర్యం కల్పించడం జరిగిందని తెలిపారు. ఇప్పుడు పిల్లిగుండ్ల కాలనీలో ప్రారంభించిన ఈ పాఠశాల స్థానిక పిల్లలకు సులభమైన చదువు, సౌకర్యవంతమైన రాకపోకలు కలిగిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఈ పాఠశాలను 10వ తరగతి వరకు విస్తరించేలా కృషి చేస్తానని తెలిపారు. జిల్లాలో ఎక్కడ పాఠశాల అవసరం ఉన్నా వాటిని నిర్మించేందుకు తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ నర్సింగ రావు,గద్వాల మార్కెట్ యార్డ్ చైర్మన్ నల్ల హనుమంతు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ హంపయ్య,ఉపాధ్యాయులు రేఖ,పరుశరామ్ పాల్గొన్నారు.

## ప్రతిభ కనబరిచే పేద విద్యార్థులకు సి డి ఆర్ ట్రస్ట్ స్కాలర్‌షిప్స్

### - జెడ్.పి.హెచ్.ఎస్. (బాయ్స్)హెచ్‌ఎం.లత




నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ : స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల లో చదువుతున్న , ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థులకు ప్రోత్సాహక స్కాలర్‌షిప్స్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జీ.లత తన చేతుల మీదుగా విద్యార్థులకు అందజేసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తెలకపల్లి మండలం దాసుపల్లి గ్రామానికి చెందిన, సిగ్మా సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్ వ్యవస్థాపకులు చీమర్ల దామోదర్ రెడ్డి మన ప్రాంతంలోనే విద్యాభ్యాసం చేసి స్వయంకృషితో సాఫ్ట్‌వేర్ సంస్థను స్థాపించి, మన ప్రాంతంలోని అనేక మంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించి, ఉన్నత స్థాయికి చేరుకునే విధంగా కృషి చేశారన్నారు. ఆయన మన ప్రాంతంలోని ప్రతిభావంతమైన పేద విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో గత 8 సంవత్సరాలుగా, ప్రభుత్వ పాఠశాలలో 9, 10 తరగతిలు చదివే ప్రతిభావంతమైన విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేయడం జరుగుతోంది. ఈ సంవత్సరము నాగర్‌కర్నూల్, తెలకపల్లిమరియు తాడూరు మండలాలలోని 9, 10 తరగతులు చదువుతున్న ప్రతిభావంతమైన 120 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక లక్ష ఇరవై వేల రూపాయలు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మన జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో 8 మంది ప్రతిభావంతమైన విద్యార్థిని విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరిగింది. ఇట్టి నగదు ప్రోత్సాహక బహుమతులను మూడు మండలాలలోని అన్ని ఉన్నత పాఠశాలలో 9, 10 తరగతిలు చదువుతున్న విద్యార్థులందరికీ రెండు మాసాలకు ఒకసారి అందజేయడం జరుగుతుందని తెలియ చేయడం సంతోషదాయకమన్నారు. విద్యార్థులు చక్కగా చదువుకుంటే చాలామంది దాతలు సహాయం చేయడానికి సిద్ధంగా ఉన్నారని, ప్రతిభకు పేదరికం అడ్డు రాదని తెలియజేస్తూ చీమర్ల దామోదర్ రెడ్డి కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిఆర్ స్టూడెంట్ స్కాలర్‌షిప్ కోఆర్డినేటర్ జగదీశ్వర్ రెడ్డి, సీనియర్ ఉపాధ్యాయులు శోభన్ బాబు, శ్యాంసుందర్ రెడ్డి,అరుణ, తిరుపతయ్య, పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షులు దొడ్ల సత్యనారాయణ రెడ్డి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఫింగర్ ప్రింట్ డివైస్ తో తనిఖీలు



మక్తల్ మేజర్ న్యూస్ : జిల్లా యస్ పి యోగేష్ గౌతమ్ ఐపియస్ ఆదేశాల మేరకు పట్టణ కేంద్రంలోని బస్టాండ్, బ్యాంకుల వద్ద రద్దీ గల ప్రధాన చౌరస్తాల్లో దొంగతనాలు నిర్మూలించడానికి ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి, ఫింగర్ ప్రింట్ డివైస్ తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని మక్తల్ యస్.ఐ వై. భాగ్యలక్ష్మి రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా యస్.ఐ వై.భాగ్యలక్ష్మి రెడ్డి మాట్లాడుతూ మక్తల్ బస్టాండ్, బ్యాంక్ ల వద్ద అనుమానిత వ్యక్తులను ఫింగర్ ప్రింట్స్ డివైస్ తో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరిగిందని, బస్టాండ్ లో ప్రయాణికుల మాటున కొంతమంది వ్యక్తులు రద్దీగా ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వాటికి చెక్ పెట్టడానికి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. బస్సుల్లో ప్రయాణించేటప్పుడు దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. బస్టాండ్ లో ప్రయాణికులు బస్సు ఎక్కి దిగే సమయంలో జాగ్రత్తలు పాటించాలని మరియు తమ విలువైన బంగారు వస్తువులను, బ్యాగులను, పర్సులను జాగ్రత్తగా ఉంచుకోవాలని కోరారు అలాగే అపరిచిత వ్యక్తులు ఏమైనా తినుబండరాలిస్తే తీసుకోరాదని ప్రయాణికులకు సూచించారు. అలాగే బ్యాంకుల వద్ద పెద్ద మొత్తంలో డబ్బులు డ్రా చేసుకోవడానికి మరియు అమౌంట్ డిపాజిట్ చేయడానికి వచ్చేవారు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని బ్యాంకుల వద్ద దొంగలు మాట వేసి వెంట ఫాలో అయి దొంగతనాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తలు పాటించాలని ఎస్సై కోరారు. మక్తల్ పరిధిలో అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే డయల్ 100 కి లేదా లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని యస్.ఐ తెలిపారు. ఈ తనిఖీల్లో మక్తల్ పోలీసులు ఆనంద్, మహేష్ పాల్గొన్నారు.

## శ్రీ రంగనాయక ఆలయంలో జయరామాయణం పుస్తకావిష్కరణ



శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ : శ్రీరంగాపూర్ మండలంలో గల శ్రీశ్రీశ్రీ రంగనాయక ఆలయంలో విశ్రాంత తెలుగు ఉపన్యాసకురాలు, పాలమూరు నివాసి అయిన కవయిత్రి చుక్కాయ పల్లి జయలక్ష్మమ్మ రచించిన "జయ రామాయణం" పుస్తకావిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ మతి జయలక్ష్మమ్మ శ్రీ రంగాపురం వాస్తవ్యులైన చుక్కాయపల్లి శ్రీనివాసాచార్యులు ,సీతమ్మ జ్యేష్ఠ పుత్రిక రచయిత్రి జననం, విద్యాభ్యాసం శ్రీ రంగాపురం లోనే జరిగాయి. మనసుకు వయసుతో నిమిత్తం లేదని నిరూపిస్తూ జయలక్ష్మమ్మ తన 73సంవత్సరాల వయసులో శ్రీ వాల్మీకి విరచిత రామాయణాన్ని 1760 తేటగీతి పద్యాల్లో అనువదించారు. ఈ జయ రామాయణం కావ్యమే గాక సుదీర్ఘ శతకం ప్రతి పద్యానికి చివర రామ!రఘురామ! జానకీ రామరామ! అనే మకుటంతో భాసిల్లుతున్నది. ఈ మహాకావ్యం పుస్తకావిష్కరణం తెలంగాణాలో రంగనాయక స్వామి వెలసిన ప్రసిద్ధపుణ్యక్షేత్రం శ్రీరంగాపురం ఆలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రీమతి ప్రసన్న లక్ష్మి అధ్యక్షత వహించగా, అవధానిని శ్రీమతి చుక్కాయపల్లి శ్రీదేవి గారు పుస్తకావిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో వంగీపురం ప్రవీణ్ కుమార్ ,శ్రీవిద్య,గ్రేటర్ హైదరాబాద్ డిప్యూటీ కమీషనర్ జి.హెచ్.ఎం.సి.శ్రీమతి వి.ప్రశాంతి, రవిప్రకాష్, వి.ప్రసన్న లక్ష్మిలతో నూతన వధూవరులు కొడిచర్ల మాధవన్, దీక్షితులు పాల్గొన్నారు.

## చెరువుల వద్ద ప్రమాదకరంగా చర్యలు నివారించాలి



**తెలకపల్లి మేజర్‌న్యూస్:** ప్రస్తుత సమయంలో మండల వ్యాప్తంగా భారీ వర్షాల కారణంగా పలు గ్రామాల్లోని చెరువులు, కుంటలు నిండిపోయి అలుగులు పారుతున్నాయి, ఈ టీవీనేపథ్యంలో రెండు రోజులుగా చెరువు, కుంటల అలుగుల వద్ద ప్రజల తాకిడి ఎక్కువైంది, అలుగుల వద్ద యువతి,యువకులు తదితరులు నీటిలోకి దూరిచేపలు పట్టడం, స్నానాలు చేయడం వంటి ఇష్టమొచ్చిన చర్యలకు పాల్పడుతున్నారు, ఫలితంగా ప్రమాదకర పరిస్థితి నెలకొన్నాయని ఆందోళన వ్యక్త మవుతోంది, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. అదేవిధంగా చెరువు అలుగుల వద్ద మత్స్యకారులు వలల ద్వారా వేటాడిన చేపలను ప్రజలకు అమ్మకాలు చేశారు. దాస్పెల్లి తెలకపల్లి, కమ్మారెడ్డిపల్లి, అనంతసాగర్ చెరువు అలుగులు, వా బిగుల వద్ద చేపల వేట కొనసాగుతుంది, సమంత అధికారులు తగిన భద్రతా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంక్ తో స్పోర్ట్స్ స్కూల్లో అర్హత సాధించిన వైష్ణవికి ఘన సన్మానం



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని సిద్ధార్థ మోడల్ స్కూల్లో మూడో తరగతి చదివిన విద్యార్థి ఎస్. వైష్ణవికి ఇటీవల స్పోర్ట్స్ స్కూల్ రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన పరీక్షల్లో విద్యార్థి వైష్ణవి అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించి హకీంపేట స్పోర్ట్స్ స్కూల్లో నాలుగో తరగతిలో ప్రవేశం పొందినందుకు శు క్రవారం మాజీ ఎంపీటీసీ రెడ్డపాకుల రమేష్, సిపిఎం జిల్లా నాయకులు ఏం విజయ్ గౌడ్ లు వైష్ణవి ని ఘనంగా సన్మానించి బహుమతి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి టిఆర్ఎస్ రెడ్డి పాకుల రమేష్ సిపిఎం నాయకులు విజయ్ గౌడ్ పాఠశాల కరస్పాండెంట్ ,ఏం విజయ గౌడ్, ప్రిన్సిపల్ శివప్రసాద్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ ఝాన్సీ రాణి



**మల్దకల్ మేజర్‌న్యూస్:** మల్దకల్ మండల తహసిల్దార్ కార్యాలయంలో ఇంచార్జ్ తహసిల్దార్‌గా బాధ్యత లు చేపట్టిన ఝాన్సీ రాణి ఉత్తమ అధికారిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని వారు తెలిపారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు సమక్షంలో జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. అందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఢిల్లీ అధికార ప్రతినిధి కి సన్మానం



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఢిల్లీ అధికార ప్రతినిధి జితేందర్ రెడ్డి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు జోగులాంబ గద్వాల జిల్లాకు విచ్చేసిన ఆయన జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరిత క్యాంప్ కార్యాలయానికి వచ్చినారు. వారిని మర్యాద పూర్వకంగా సన్మానించారు.

## ఘనంగా బాసు శ్యామల జన్మదిన వేడుకలు - శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే విజయుడు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ జడ్పీటీసీ,బాసు హనుమంతు నాయుడు సతీమణి బాసు శ్యామల జన్మదినం వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు మరియు పార్టీ నాయకులు,బాసు శ్యామల చేతుల మీదుగా కేక్ కట్ చేపించి,జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయుల త్యాగాలు మరువలేనివని, వారి ఆశయాలను మనమందరం కొనసాగించి దేశ అభివృద్ధిలో పాటు పడాలని జిల్లా ఎస్పీ.టి. శ్రీనివాసరావు అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పోలీస్ కార్యాలయం నందు జిల్లా ఎస్పీ జాతీయ జెండాను ఎగరవేసి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. అనంతరం విధులలో ప్రతిభ కనబరిచ డీఎస్పీ వై.మొగలయ్య, సాయుధ దళ డి.ఎస్.పి టి. నరేందర్ రావు, కార్యాలయ ఏ.వో బి. సతీష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్ సిఐ టి. శ్రీను, అలంపూర్ సిఐ జి. రవిబాబు శాంతినగర్ సిఐ టాటా బాబు తో పాటు 72 మంది అధికారులకు మరియు సిబ్బందికి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ. వై.మొగిలయ్య, సాయుధ దళ డి.ఎస్.పి టి. నరేందర్ రావు, కార్యాలయ ఏవో బి. సతీష్ కుమార్, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, గద్వాల్ సిఐ టి.శ్రీను, అలంపూర్ సిఐ జి రవిబాబు శాంతినగర్ సిఐ టాటా బాబు, ఆర్ ఐ. వెంకటేష్ , ఐటీ, డిసి ఆర్బి, ఎస్బి, భరోసా విభాగాల అధికారులు,సిబ్బంది అన్ని పోలీస్ స్టేషన్ ఎస్సైలు పాల్గొన్నారు.

## ఏటీసీలు తెలంగాణ యువత ఆత్యాధునిక నైపుణ్య శిక్షణ సంస్థ సందర్శించి వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఐటిఐ కాలేజీ నందు ఏటీసీలు తెలంగాణ యువతకు ఆత్యాధునిక నైపుణ్యత శిక్షణ సంస్థ ఐటిఐ ఇప్పుడు టెక్నాలజీ హబ్ లుగా ను తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి, ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి జిల్లా కలెక్టర్ బి.యం సంతోష్. ఐటిఐ కాలేజీ ను సందర్శించి వాల్ పోస్టర్లను ఆవిష్కరించడం జరిగింది. ఐటిఐ కాలేజీను సందర్శించి ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లుగా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని తెలంగాణ రాష్ట్ర ఢిల్లీ అధికార ప్రతినిధి ఏపీ జితేందర్ రెడ్డి చేతుల మీదుగా స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడం జరిగినది. ఐటిఐలు ఇప్పుడు టెక్నాలజీ హబ్ లుగా మారిపోమాది అత్యాధునిక మౌలిక వసతులు ప్రపంచ స్థాయి ల్యాబ్లు టాటా టెక్నాలజీస్ సహకారం మరియు ప్రముఖ ఇండస్ట్రీల భాగస్వామ్యంతో ఇకపై ఇవి సాధారణ ఐటిఐలు కావు యువతకు నైపుణ్యంతో కూడిన శిక్షణను అందించి వారి భవిష్యత్తును తీర్చిదిద్దే అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లు నైపుణ్యానికి నాణ్యతను అందించే వేదికలు మన ఏటీసీలు పరిమితంగా ఉన్నాయి అడ్మిషన్ అడ్మిషన్ జరుగుతుంది ఈ అవకాశాన్ని యువతి యువత సద్వినియోగం చేసుకోవాలి. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబు రామన్ గౌడు జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, చెన్నయ్య, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దాత సహకారం నిరుపేద విద్యార్థులకు వరం

### - కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి

### - మెరిట్ విద్యార్థులకు నగదు అందజేత



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలోని జెడ్పిహెచ్ఎస్ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద మెరిట్ విద్యార్థులకు వరం దాత సిగ్మా మైక్రో సిస్టం మేనేజింగ్ డైరెక్టర్ సి ఎల్ ఆర్ విద్యా సంస్థ సభ్యులు చీమర్ల దామోదర్ రెడ్డి అందిస్తున్న నగదు ప్రోత్సాహకాలు అని సి ఎల్ ఆర్ సంస్థ కరస్పాండెంట్ వి.రాజ మహేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం, తెలకపల్లి, తాడూరు, నాగర్‌కర్నూల్ మండలాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని 8,9,10 వతరగతి మెరిట్ విద్యార్థులకు విద్యార్థులకు 2 నెలలకు సంబంధించిన నగదు91200 రూపాయల పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 3 మండలాలలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలోని మెరిట్ విద్యార్థులకు నగదు పురస్కారాలను అందజేసినట్లు వారు తెలిపారు.ఈ మెరిట్ పారితోషకాన్ని దాత సి దామోదర్ రెడ్డి గత 8 సంవత్సరాలుగా ప్రభుత్వ పాఠశాలలోని నిరుపేద కుటుంబాలకు చెందిన మెరిట్ విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందించడం గొప్ప విషయమని అన్నారు. విద్యాదాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు భవిష్యత్తులో విద్యాపరంగా ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, తెలకపల్లి జెడ్పిహెచ్ఎస్ఉపాధ్యాయు గాజుల ఆనంద్ వేముల శేఖర్లు సి ఎల్ ఆర్ విద్యా సంస్థ ప్రిన్సిపల్స్ ఎం ప్రకాష్ రెడ్డి, సందీప్ కుమార్,అధ్యాపకులు, పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందించాలి : మండల విద్యాధికారి మురళీకృష్ణ



**చిన్నచింతకుంట మేజర్‌న్యూస్ :** మండలంలో79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు. చిన్న చింతకుంట మండల విద్యాధికారి పి మురళీకృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించబడినాయి స్థానిక మండల వనరుల కేంద్రంలో మరియు బండ్రవల్లి,పలమరి గ్రామాల్లో,లాల్ కోట స్పెషల్ ఆఫీసర్ మండల విద్యాధికారి మురళీకృష్ణ జాతీయ పతాక ఆవిష్కరణ గావించారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లాల్ కోట లో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గ్రామ ప్రజల్లో విద్యార్థుల్లో దేశభక్తి రగిలించేలా పెంపొందేలా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి మురళీకృష్ణ నిర్వాహణలో అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. గత సంవత్సరము 10వ తరగతి ఫలితాల్లో అత్యుత్తమ మార్కులు సంపాదించిన ఆంజనేయులు జయశ్రీ అను విద్యార్థులకు రూ 6000 నగదు ప్రోత్సాహకము ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం తమ సొంత డబ్బులు బహుకరించారు . పాఠశాలలో వివిధ కార్యక్రమాల నిర్వహణలో విద్యార్థుల సౌకర్యం కొరకు తమ ఉదార స్వభావంతో మాజీ జెడ్పిటిసి వేణుగోపాల్ పాఠశాల మాజీ ఎస్ఎంసి చైర్మన్ కృష్ణయ్య దేవాలయ కమిటీ అధ్యక్షులు నరసింహులు తమ సొంత డబ్బులు 25వేలతో పాఠశాలకు ఒకరౌండ్‌టెంట్ బహుకరణ చేశారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వాతంత్ర వేడుకలు దినోత్సవ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్వాతంత్ర్య చరిత్రలో ని ముఖ్య ఘట్టాలను సవివరంగా తెలియజేస్తూ స్ఫూర్తిదాయక ఉపన్యాసాన్ని ఇచ్చారు .వారు పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలను సన్మానించడం జరిగింది స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా పాఠశాల విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలను చూసి గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించి ప్రోత్సహకాలు అందజేశారు. ఎస్ఎంసి చైర్మన్ సునీత ప్రధానోపాధ్యాయుల వారు పాఠశాల అభివృద్ధికి చేస్తున్న కృషిని వారి అంకితభావాన్ని విద్యార్థులందరూ స్ఫూర్తిదాయకంగా తీసుకోవాలని భవిష్యత్తులో గొప్ప వ్యక్తులుగా ఎదిగి లాల్కోట గ్రామ కీర్తిని పెంచాలని తెలిపారు.

## కాలువలో పడి వ్యక్తి మృతి



**లింగాల, మేజర్ న్యూస్:** ముసురుతో కూడిన భారీ వర్షాలకు ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులో ప్రమాదవ శాత్తుపడి మూడావత్ పెంట్య (65) మృతి చెందిన సంఘటన శుక్రవారం వెలుగు చూసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరా ల ప్రకారం లింగాలకు చెందిన మూడావత్ పెంట్యా లింగాల శివారులోని పద్మన్న పల్లి గ్రామానికి వెళ్లే మార్గంలో గల తన వ్యవసాయ పొలానికి వెళ్తున్నానని చెప్పి గురువారం ఇంటి నుండి వెళ్ళాడు. రాత్రి వరకు ఇంటికి రాకపోవడంతో అతని కోసం పలుచోట్ల వెతికిన ఆచూకీ లభ్యం కాలేదు. శుక్రవారం ఉదయం పద్మన్న పల్లి వెళ్లే మార్గంలో వేగంగా ప్రవహిస్తున్న వాగు వద్ద అతను చెప్పులు పడి ఉండడం గుర్తించినా కుటుంబ సభ్యులు కాలువ వెంట కొంత దూరం వెళ్లి పరిశీలించగా కంపచెట్లకు తగులుకొని మృతదేహం కనిపించింది. మృతునికి భార్య లక్ష్మి ఇద్దరు కుమారులు ఉన్నారు. ఎటువంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు

సూర్య
www.suryaa.com



## విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ మరియు బుక్స్ పెన్సు అందించిన స్పీక్ ఫర్టిలైజర్ కంపెనీ



**థరూర్ మేజర్‌న్యూస్:** నెట్టెం పాడు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు స్పీక్ కంపెనీ సౌజన్యంతో శ్రీ సుగురేశ్వర అగ్రో ట్రేడర్స్ ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులకు బ్యాగ్స్ బుక్స్ పెన్సు పంపిణీ చేశారు. శ్రీ సుగురేశ్వర ఆగ్రో ట్రేడర్స్ పులిమామిడి సురేష్ మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏకాగ్రతతో విద్యను అభ్యసించి తల్లిదండ్రులకు గురువులకు గ్రామానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని కోరారు అదేవిధంగా స్వాతంత్ర దినోత్సవం రావడానికి అనేకమంది మహానుభావుల ప్రాణ త్యాగాలు చేశారని వారి పోరాటాలతోనే స్వేచ్ఛ హక్కుతో జీవిస్తున్నామని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. శ్రీ సుగురేశ్వర అగ్రో ట్రేడర్స్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు పూర్తి సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పిక్ కంపెనీ సేల్స్ ఆఫీసర్ వసుంధర్ రెడ్డి, డెవలప్మెంట్ ఆఫీసర్ విష్ణు వర్ధన్ రెడ్డి, నవీన్, శ్రీ సుగురేశ్వర ఆగ్రో ట్రేడర్స్ అధినేత పులిమామిడి సురేష్ ఉపాధ్యాయుడు రామకృష్ణారెడ్డి, మాజీ సర్పంచ్ ఫాతిమా బషీర్ ఉపాధ్యాయులు విద్యార్థులు తమ పెద్దలు పాల్గొన్నారు.

## చీరల అలంకరణతో దర్శనమిచ్చిన వాసవి మాత



**పెబ్బేరు. మేజర్ న్యూస్ :** శ్రావణమాసం నాలుగవ శుక్రవారం సందర్భంగా పెబ్బేరు మున్సిపాలిటీ లోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు పసుపు రంగ చీరల అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయాన్నే అమ్మవారికి పంచామృతాభిషేకాలు,మహా మంగళహారతి నీరాజన కార్యక్రమాలను ఆలయ అర్చకులు కిట్టు స్వామి నిర్వహించారు.అనంతరం 180 పసుపు రంగు చీరలతో విశేషంగా అలంకరించారు.స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ జెండాను సైతం అమ్మవారికి అలంకరించారు. సాయంత్రం మహిళలు అమ్మవారి వద్ద లలితా సహస్ర పారాయణం, కుంకుమార్చన, పల్లకీసేవ, తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు.వచ్చిన భక్తులకు ఆలయ అర్చకులు తీర్థ, ప్రసాదాలను అందజేశారు.

## విద్యార్థులకు బూట్లు పంపిణీ చేసిన ఉల్లంగొండ్ల రాజు



**లింగాల మేజర్‌న్యూస్:** మారుమూల గిరిజన ప్రాంతమైన లింగాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు బూట్లను పంపిణీ చేయడానికి చర్యలు చేపట్టినట్లు ఏకలవ్య గ్లోబల్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఉల్లంగొండ్ల రాజు తెలిపారు. శుక్రవారం రాయవరం గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుకుంటున్న 40 మంది విద్యార్థులకు బూట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ ధీటుగా నిలిపేందుకు ప్రభుత్వం పలు సంస్కరణలు చేపడుతున్నదని అన్నారు. ఉచితంగా అందిస్తున్న ఏకరూప దుస్తులు విద్యార్థుల్లో ఏకతాభావాన్ని పెంపొందిస్తున్నాయని వారిని మరింత హుందాగా కనిపించేందుకు అవసరమైన బూట్లు, సాక్స్ వంటివి సర్కారు బడుల విద్యార్థులు దూరంగా నిలుస్తున్నారని తెలిపారు. పుట్టిన గడ్డపై మమకారంతో పలు సేవా కార్యక్రమాలను అందిస్తున్నట్లు తెలిపారు. లింగాల మండలలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు చక్కని స్కూల్ యూనిఫాంతో పాటు బూట్లు ధరించి వచ్చేలా షూస్ పంపిణీకై దృష్టి సారించినట్లు తెలిపారు.

## ఘనంగా తెలుగువారి బోనాలు

### - అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్.** శ్రీ గెలవలాంబ మాత జాతర ఉత్సవంలో భాగంగా శుక్రవారం తెలుగువారి బోనాలను ఘనంగా నిర్వహించారు. మహిళలు భక్తిశ్రద్ధలతో బోనాలను ఎత్తడంతో పాటు ఎడ్ల బండ్లను వాహనాలను అమ్మవారి ఆలయం చుట్టూ ప్రదర్శనలు చేసి మొక్కలు చెల్లించు కున్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ నకినమోని శేఖర్ తో పాటు ఆలయ కమిటీ సభ్యులు అక్కి మురళి సుమన్ వారికి శాలువాలతో సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి రమేష్ గౌడ్ పురుగుల యాదయ్య బుచ్చిరెడ్డి జనార్ధన్ రఫీ గువ్వశివ శంకర్ చంద్రశేఖర్ ఖయ్యూం భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

## ఇచ్చిన హామీలు అమలు పరచడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

### - నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి



**వంగూరు మేజర్‌న్యూస్:** వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో అచ్చంపేట నియోజకవర్గంలో బిఆర్ఎస్ జెండాను ఎగరవేస్తామని నాగర్ కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్థానిక మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పార్టీ మారడంతో పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు. మాజీ ఎమ్మెల్యే పార్టీ మారినా బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలుమనోధైర్యాన్ని కోల్పోకుండా పార్టీ వెంటే ఉన్నారన్నారు. పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు అచ్చంపేట నియోజకవర్గం పార్టీ అభివృద్ధి కార్యకర్తలకు అన్నివిధాల అండదండగా ఉంటానని వచ్చే ఎన్నికల్లో నియోజకవర్గంలో బిఆర్ఎస్ జండాను ఎగరవేస్తామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలను అమలు చేయడంలో ఇఫలమైందని అన్నారు. అమలుకు నోచుకోని ఆరు గ్యారెంటీలతో పాటు 420 హామీలను గత ఎన్నికల్లో ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆశచూపి మభ్యపెట్టి ఓట్లు దండుకున్నారని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్‌పార్టీ చెప్పిన కల్లబొల్లి మాటలకు ప్రజలు మోసపోయి పట్టం కట్టారని ఆయన విమర్శించారు. ఇచ్చిన హామీలను అమలు పరచలేక రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేతికిలబడిపోవడంతో ప్రజలు ఆత్మవిమర్శచేసుకుంటున్నారని ఆయన తెలిపారు. గత కెసిఆర్ ప్రభుత్వం ఇచ్చిన రుణమాఫీ రైతుబంధు పింఛన్లు కళ్యాణ లక్ష్మి డబ్బులకు రెట్టింపు ఇస్తామనడంతో ప్రజలు మోసపోయారని అన్నారు. మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు పరచకపోవడంతో ప్రజలు తీవ్రమైన వ్యతిరేకతతో ఉన్నారని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తారని అన్నారు. అనంతరం మండల కేంద్రంలో నిర్వహిస్తున్న శ్రీ గెలవలాంబ మాత జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనను ఆలయ కమిటీ చైర్మన్ నాకినమోని శేఖర్ సభ్యులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు ఎడ్మ సత్యం నారాయణరావు వేనేపల్లి గణేష్ రావు నరేందర్ రావు నరసింహారెడ్డి శ్రీపతిరావు వెంకటేశ్వరరావు ప్రశాంత రావు ఆంజనేయులు అంకు సురేందర్ ప్రవీణ్ కుమార్ రెడ్డి పుల్లయ్య యాదవ్ జీవన్ నాయక్ లచ్చు నాయక్ ఎలా గౌడ్ బాల స్వామి గౌడ్ నర్సిరెడ్డి శ్రీనివాసులు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు : ఎస్పీ





**వనపర్తి క్రైమ్ మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈరోజు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలో వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్., ఉదయం 8:30 గంటలకు సాయుధ పోలీసుల గౌరవ వందనం స్వీకరించి జాతీయ జెండాను ఆవిష్కరించి, సిబ్బందితో కలిసి జాతీయ గీతాలాపన చేశారు. వనపర్తి జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని పోలీసు అధికారులకు, సిబ్బందికి మరియు పోలీసు కార్యాలయం సిబ్బందికి, జిల్లా పోలీసు కార్యాలయంలో చదరంగం, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. క్యారమ్స్ డబుల్స్ విజేతలు మొదటి బహుమతి: సుదర్శన్, ఏ ఆర్, హెడ్ కానిస్టేబుల్, హరుంబాషా, ఏ ఆర్ కానిస్టేబుల్. ద్వితీయ బహుమతి: నవీన్, కానిస్టేబుల్ కంట్రోల్, రూమ్ రాఘవేందర్, కానిస్టేబుల్ కంట్రోల్ రూమ్, చదరంగం విజేతలు మొదటి బహుమతి: అవినాష్ ట్రాఫిక్ కానిస్టేబుల్, ద్వితీయ బహుమతి: రాము, జూనియర్ అసిస్టెంట్, ఈ కార్యక్రమంలో జిల్లా ఏఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, డిసిఆర్బి డిఎస్పి, ఉమామహేశ్వరరావు, వనపర్తి డిఎస్పి, వెంకటేశ్వరరావు, జిల్లా పోలీసు కార్యాలయం ఏవో, సునందన, వనపర్తి సిఐ, కృష్ణయ్య, స్పెషల్ బ్రాంచ్ సిఐ, నరేష్,సిసిఎస్ సిఐ, రవిపాల్, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్,ఇతర పోలీసు ఉన్నతాధికారులు, ఇన్‌స్పెక్టర్లు, ఆర్ఐలు, ఎస్ఐలు, ఆర్ఎస్ఐలు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

### - మెడికల్ సూపరిండేట్ డాక్టర్ టి.ఉషారాణి



**నాగర్‌కర్నూల్ రూరల్ మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు జెండా ఆవిష్కరణ చేసి, ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి మెడికల్ సూపర్డెంట్ డాక్టర్ టి. ఉషారాణి మాట్లాడుతూ ఎందరో త్యాగధనుల, సమరయోధుల వీర పోరాట ఫలితమే, నేటి స్వాతంత్ర ఫలితాలని అన్నారు. స్వాతంత్ర సమరయోధుల వీరులను స్మరించారు. మన పరిధిలోని ఆరోగ్య సేవలను ఈ ప్రాంత ప్రజలకు మెరుగ్గా అందించి దేశ భక్తిని, సౌభ్రాతుత్వాన్ని చాటుదామని, ప్రజాలకు ఆరోగ్యపరంగా సేవలు అందించి,దేశానికి,సమాజ ఆరోగ్య రక్షణకు తోడ్పాటు అవుదామని అన్నారు. వైద్యులు, నర్సింగ్ ఆఫీసర్లు,ఇతర ఆరోగ్య సిబ్బంది సాంస్కృతిక కార్యక్రమాలు పాటలతో అలరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సర్జన్ రేసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి శంకర్ నాయక్, స్త్రీ వైద్య నిపుణులు ప్రొఫెసర్ డాక్టర్ వి.నీలిమ, ప్రొఫెసర్ డాక్టర్ ఉమాకాంత్, డాక్టర్ శంకర్, డాక్టర్ అజీమ్, పరిపాలనాధికారి వసంత్ కుమార్, రామచంద్రయ్య, నర్సింగ్ ఆఫీసర్లు రాజు, కిరణ్, జ్ఞానేశ్వరి ,నిర్మల, పలు విభాగాల ప్రొఫెసర్లు, వైద్యులు నర్సింగ్ ఆఫీసర్లు హెల్ప్ డెస్క్ ఇంచార్జ్ టి. యాదగిరి, సెక్యూరిటీ ఇతర ఇతర ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకున్న కే నరసింహులు



**మల్దకల్ మేజర్‌న్యూస్:** మల్దకల్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే నరసింహులు ఉత్తమ అధ్యాపకునిగా ఎంపిక కావడం పట్ల తనకు మరింత బాధ్యత పెంచిందని ఆయన తెలిపారు. శుక్రవారం జరిగిన 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో ఢిల్లీలో సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బిఎం సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు సమక్షంలో ఏపీ జితేందర్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల కామర్స్ అధ్యాపకులు కే. నరసింహులు ఉత్తమ ఉపాధ్యాయుడు ఎంపిక కావడం పట్ల కళాశాల జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి ఎం హృదయ రాజు, కళాశాల ప్రిన్సిపాల్ జి,కృష్ణ అధ్యాపకులు అభినందలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 22 సంవత్సరాల నుండి విద్యార్థుల శ్రేయస్సు కోసం నిరంతరం తపన పడే వ్యక్తి ఈ అవార్డుకు తగ్గిన వ్యక్తి అని తెలియజేశారు. వృత్తి పట్ల పూర్తి అంకిత భావం, క్రమశిక్షణ కలిగిన వ్యక్తి అని ఈయన శిష్యరికం లో చాలామంది విద్యార్థులు మంచి ఉన్నత స్థాయిలలో స్థిరపడారని వారు కొనియాడారు.

## అమరచింత ఎస్సైగా పదవి బాధ్యతలు చేపట్టిన స్వాతి



**వనపర్తి క్రైమ్ మెజర్ న్యూస్ :** శుక్రవారం రోజు అమరచింత ఎస్సైగా ఎం,స్వాతి పదవి బాధ్యతలు స్వీకరించారు. శనివారం రోజు అమరచింత నూతన ఎస్సై స్వాతి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పి విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని శాంతి భద్రతల పరిరక్షణలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. స్వాతి జోగులాంబ గద్వాల పోలీసు కార్యాలయంలో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ అమరచింత కు బదిలీపై వచ్చారు.శాంతిభద్రతల పరిరక్షణకు వనపర్తి పట్టణ ప్రజలు సహకరించాలని నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరిస్తూ ఆమె ప్రజలను కోరారు.

# వర్షానికి కూలిన ఇల్లు



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఇల్లు మట్టి కప్పు కూలిన సంఘటన నాగపూర్ గ్రామంలో జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం నాగపూర్ గ్రామానికి చెందిన నడిమింటి వెంకటమ్మ ఇల్లు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు శుక్రవారం సాయంత్రం కులడం జరిగింది.ఈ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడం కుటుంబ సభ్యులకు ఎలాంటి ప్రమాదం జరుగలేదు. వెంకటమ్మ భర్త కన్నయ్య గత కొంత కాలం నుండి పక్షవాతం తో బాధ పాడితున్నాడు. వెంకటమ్మ సంపాదనతో భర్త కు వైద్యం చేయిస్తూ కుటుంబాన్ని పోశిస్తుంది. ఇప్పుడు ఉన్న ఇల్లు కూలిపోవడం తో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వెంకటమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం తరపున అన్నివిధాలా ఆదుకోవాలని గ్రామస్తులు,కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## బిసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా పవన్



**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా బీసీ నూతన వర్కింగ్ ప్రెసిడెంట్ గా పవన్ నియమితులైనట్లు శుక్రవారం జాతీయ కన్వీనర్ ఆర్ కృష్ణయ్య తెలిపారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,రాష్ట్రంలోనే 42% ఉన్న బీసీలకు కనీసమైన గౌరవం లేదని వారు అన్నారు .బీసీల పక్షాన నిలబడి వాళ్ల కు ఏ కష్టం వచ్చిన పోరాటానికి సిద్ధంగా ఉండాలని మహబూబ్ నగర్ జిల్లా నూతన వర్కింగ్ ప్రెసిడెంట్. గా పవను నియమిస్తున్నట్లు తెలిపారు. బిసి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పవన్ మాట్లాడుతూ,తన పైన నమ్మకం తో ఇచ్చిన పదవిని మరింత ముందుకు తీసుకెళ్తూ బీసీల పక్షాన నిలబడడానికి ఏ కష్టం వచ్చినా బీసీల అండగా నిలబడతానని అన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో కూడా బీసీ లో అత్యధికంగా యువకులు ముందు వరుసలో ఉండడానికి ప్రయత్నం చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర ఇంచార్ వెంకటేష్ నాయకులు. రాజేందర్ , అనంతయ్య ,నరేష్ గౌడ్ ,శివ, తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న అయిజ ఎస్సై శ్రీనివాసరావు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం మేడికొండ మరియు మంత్రాలయంకు వెళ్లే ప్రధాన రహదారి లో గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా వంతెన తెగిపోయి వాహనదారులకు వివిధ గ్రామాల ప్రజలకు ఇబ్బందికరంగా మారింది . విషయం తెలుసుకున్న ఎస్సై తన సొంత ఖర్చులతో ప్రయాణికులకు ఇబ్బంది కలవకుండా ఉండాలని జేసిబి ట్రాక్టర్లతో మరమత్తు పనులు చేయించి వాహనదారులకు,మరియు వివిధ గ్రామాల ప్రజలకు ఇబ్బంది కలగకుండా మొరం వేసి పనులు చేయించారు. దీంతో ప్రయాణికులు ఇబ్బంది కలగకుండా ప్రయాణిస్తున్నారు. పోలీసులు నేరాలు అదుపులో చేయడమే కాక ఇలా స్వచ్ఛందంగా ప్రజలకు ఉపయోగపడే ఎన్నో కార్యక్రమాల్లో ముందుంటూ సమావేశ సేవ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ రంజిత్ కుమార్,రవి జగదీష్ గౌడ్ మరియు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న ఊకచెట్టు వాగు వరద ఉధృతి...

**- గత మూడు రోజులుగా ఆత్మకూర్ నుండి మదనాపురం రోడ్డులో నిలిచిపోయిన రాకపోకలు...**

**- వాగు నిర్మాణం పూర్తి కాకపోవడంతో ఇబ్బందులకు గురవుతున్న ప్రయాణికులు...**



**మదనపురం మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఊక చెట్టు వాగు వరద ఉధృతి కొనసాగుతుంది గత మూడు రోజుల నుండి సరళ సాగర్ సైఫండ్లు ఓపెన్ కావడంతో పెద్ద ఎత్తున సర్లసాగర్ కు వరద నీరు వచ్చి చేరడంతో వరద పెద్ద ఎత్తున రావడంతో ఆత్మకూరు రాకపోకలు మూడు రోజులుగా నిలిచిపోయాయి దీంతో ప్రజలు ప్రత్యామ్నాయ మార్గాల నుండి ఆత్మకూరు మదనాపురం ఇతర ప్రాంతాలకు రాకపోకలు కొనసాగిస్తున్నారు గత కొన్ని సంవత్సరాల నుండి ఇక చెట్టు వాగు తో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్న బ్రిడ్జి నిర్మాణం మాత్రం నత్తనడకన కొనసాగుతుంది.. గదా 7 8 సంవత్సరాల నుండి దాదాపు పదిమంది దాకా ఒక చెట్టు వాగు లో ప్రమాదానికి గురై మృతి చెందిన సంఘటనలు ఉన్నాయి. మదనాపురం ఊక చెట్టు వాగుపై ఆగిపోయిన రాకపో కలు ప్రభుత్వాలు మారిన మదనాపురం ఊక చెట్టు వాగు నిర్మాణం మారలేదు ప్రతి సంవత్సరం లాగానే ఆనవాయితీగా పైనుండి వర్షాలు వాడడంతో 0. 49 టీఎంసీతో ఉన్న సరళసాగర్ నిండగానే సైఫాన్లు ఆటోమేటిక్గా ఓపెన్ అయ్యి దానికి తోడుగా శంకర సముద్రం నుండి గేట్లు ఎత్తడంతో దంతనూరు శంకరంపేట వాగు మీదుగా వరద నీరు వచ్చి మదనాపురం ఊక చెట్టు వాగు వంతెనపైన రావడంతో ఇప్పటికే చాలామంది ప్రాణాలు కోల్పోయారు. అయినా కూడా పోతే పోనీలే అన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు మదనపురం ఊక చెట్టు వాగు నిర్మాణం నడుస్తున్న వ్యవహారం తీరు అలా ఉంది. వనపర్తి జిల్లా నుండి కొత్తకోట మదనాపురం ఆత్మకూరు వెళ్లే ప్రయాణికులు కు చాలా ఇబ్బందులుగా గురిగా వస్తున్నారు. ఆత్మకూరు వెళ్లాలంటే రామన్పాడు డ్యాం మీదుగా వెళ్లి పోవాల్సి వస్తుంది.. ఇలా ప్రజలు ఎన్ని రోజులు నరకయాతన అనుభవించాలి. ప్రతి సంవత్సరం వర్షాలు రావడం సరళాసాగర్ సైఫాన్లు ఓపెన్ కావడం శంకర సముద్రం గేట్లు ఎత్తడం వలన మరింత వరద ఉద్రిక్తత ఎక్కువై రాకపోకలు గర్భిణీ స్త్రీలకు ఎమర్జెన్సీ108 వాహనాలు రావడానికి కూడా ఆస్కారం లేదు.ప్రతిపక్ష నాయకులు ప్రెస్ మీట్ లు పెట్టడం ఇవే జరుగుతున్నాయి తప్ప వర్షాకాలం కంటే ముందుగా ఏ ఒక్క నాయకుడు గాని ఏ ఒక్క రాజకీయ పార్టీ నాయకులు గానీ మదనాపురం ఊక చెట్టు వైపు కన్నెత్తి చూడరు. నెల్విడి, నర్సింగాపురం, కొన్నూర్, ద్వారక నగర్ వెళ్లే ప్రజలు మదనాపురం రైల్వే బ్రిడ్జి పై రాకపోకలు రాత్రిపూట ప్రమాదకరంగా ఉన్నాయి. 20 నిమిషాలకు ఓసారి తిరిగే రైలు వాటిని చూసుకోకుండా రైలు కిందపడి గత సంవత్సరంలో చాలామంది ప్రాణాలు కోల్పోయారు . స్కూల్ పిల్లలు చదువుకోడానికి బస్సులు వెళ్లలేక కాలినడకన రైల్వే ట్రాక్ వెంబడి ప్రాణాలు అరి చేతిలో పెట్టుకొని తల్లిదండ్రులు దగ్గరుండి తీసుకెళ్తున్నారు. 80 శాతం పూర్తయిన వంతెన నిర్మాణం ఇంకా 20% అలాగే మిగిలి ఉంది. అధికారులను అడిగితే ఇప్పటివరకు బ్రిడ్జి నిర్మాణం టెండర్ అయిపోయింది కొత్త టెండర్లు రావాలి అని సమాధానాలు చెబుతున్నారు.ప్రజలు పడుతున్న ఇబ్బందులు చూసైన అధికారులు వంతెన నిర్మాణ చర్యలు చేపట్టాలి.

## మదనపురం ఉక సేట్టు వాగును సందర్శించిన... సిపిఎం పార్టీ బృందం..



**మదనపురం మేజర్ న్యూస్:** మదనపురం మండలంలో ఉన్న ఊక సేట్టు వాగు... మదనపురం మీధిగా ఆత్మకూరు మక్తల్ మరికల్ రయిచూర్ కర్ణాటక వరకు ఈ మార్గాన రాకపోకలు సాగిస్తుంటారు ప్రయాణికులు అదేవిధంగా ఒక ఊక సెట్టు వాగు పై 10 సంవత్సరాల అవుతున్న బ్రిడ్జి నిర్మాణం నేటికీ అసంపూర్తిగా మిగిలిపోయిన మదనపురం ఊక సెట్టు వాగు.సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడ గా వారు .. బ్రిడ్జ్ నిర్మాణానికి పూర్తి కావడానికి 5.కోట్లన్నర డబ్బులు ఖర్చు అవుతాయని చెప్పారు కానీ ప్రభుత్వం డబ్బులు విడుదల చేయడం లేదు. అదేవిధంగా ప్రస్తుతం మరమతులకు రెండు కోట్ల 50 లక్షలు అవుతాయని. ప్రభుత్వానికి ఎస్టిమేషన్ ప్రతిపాదనలు పంపమని సంబంధిత అధికారులు తెలిపారు కానీ ప్రభుత్వం డబ్బులు లేవని దాటవేయడం విడ్డూరం . భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తుండటం ఒకవైపు సరళ సాగర్ ప్రాజెక్ట్ మరోవైపు శంకర సముద్రం ప్రాజెక్ట్ నుంచి భారీ అతి భారీగా వరద రావడంతో సరళ సాగర్ ప్రాజెక్ట్ ఆటోమెటిక్ సైఫన్ సిస్టం ఓపెన్ కావడం అదేవిధంగా శంకర్ సముద్రం గేట్లు ఎత్తడంతో వరద ఉధృతి తీవ్రం కావడం వలన ఉక సేట్టు వాగుపై భారీగా వరద వస్తుంది ... కానీ నేటి వరకు ప్రభుత్వాలు మారిన పాలకులు పట్టించుకోకపోవడంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు అదేవిధంగా ఆత్మకూరు మరికల్ రయిచ్చుర్ .. వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతూ చుట్టూ తిరిగి పోవాలన్న రామన్పాడు ప్రాజెక్టు రోడ్డు కూడా మరి దారుణంగా ఉంది. మీదిగా ఆత్మకూరుకు వెళ్లాలంటే... ప్రయాణికులు చాలా ఇబ్బంది పడుతున్నారు... ఈ సమస్యపై స్పందించి త్వరితగతిన పూర్తి చేయాలి. లేదంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేస్తాం అని జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి జబ్బర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ... సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వెంకట రాములు... మండల నాయకులు, వెంకటేష్. మణి వర్ధన్. చిరంజీవి మొగిలి.. తదితరులు పాల్గొన్నారు.

# 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను పెబ్బేరు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా పెబ్బేరు మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు,ప్రభుత్వ కార్యాలయాల్లో 75వ స్వాతంత్ర్య దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. పెబ్బేరు మున్సిపాలిటీ కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ దగ్గర ఎస్ఐ యుగేందర్ రెడ్డి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడిఓ రోజా రెడ్డి,తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ మురళీ గౌడ్,ప్రెస్ క్లబ్ కార్యాలయం దగ్గర ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి సూర్యవంశం పరుశరాముడు.మార్కెట్ యార్డు కార్యాలయంలో మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వ్యవసాయాధికారి కార్యాలయంలో ఏవో షేక్ మున్నా,ఎంఈవో జయరాములు,సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్. గౌని కోదండరాంరెడ్డి,మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ త్రివర్ణ పతాకాన్ని అవిష్కరించారు.కార్యక్రమంలో ఆయా పార్టీల ప్రజాప్రతినిధులు, అధికారులు నాయకులు పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు.సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రభుత్వ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలో విద్యార్థులతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు తమ వేషాదరణతో అందరిని ఆకట్టుకున్నారు .పలువురు విద్యార్థులు మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్‌లాల్ నెహ్రూ, మదర్ థెరిసా, భరతమాత, ఆంబేడ్కర్ వంటి వేషధారణలలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ ఊరేగింపును ప్రజలు ఆసక్తిగా తిలకించారు. ప్రజలు, విద్యార్థుల్లో స్వాతంత్ర్య దినోత్సవం స్ఫూర్తిని నింపాలనే ఆలోచనతోనే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయా ఉపాధ్యాయులు తెలిపారు.

## గ్రామీణ కళాకారులకు ప్రోత్సాహం : మంత్రి చేతుల మీదుగా డీజే పాట విడుదల





**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండలం కల్వాల గ్రామానికి చెందిన ప్రతిభావంతుడైన కే మల్లేష్ తన సొంత యూట్యూబ్ ఛానెల్ అయిన ఎమ్ టీవీ మ్యూజిక్ ద్వారా రూపొందించిన డీజే పాటను రాష్ట్ర మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి చేతుల మీదగా శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మల్లేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. గ్రామీణ ప్రాంతాల కళాకారులు, జానపద పాటలను ప్రోత్సహించడం ఎంతైనా అవసరం అని మంత్రి పేర్కొన్నారు. అలాగే కల్వాల వంటి చిన్న గ్రామం నుండి జానపద పాటలను నిర్మించే స్థాయికి మల్లేష్ ఎదగడం గొప్ప విషయమని ప్రశంసించారు. ఎమ్ టీవీ మ్యూజిక్ ఛానెల్ ద్వారా విడుదలైన ఈ డీజే పాట మంచి ప్రజాదరణ పొంది, ఎక్కువ వ్యూస్ సాధించాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ పాట గ్రామీణ ప్రతిభకు ఒక మంచి ఉదాహరణగా నిలిచింది. ఈ పాట విడుదల కార్యక్రమంలో ఊట్కూర్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు యజ్ఞేశ్వర్ రెడ్డి, నర్వ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బీసం చెన్నయ్య సాగర్, ఉపాధ్యక్షుడు శరణప్ప, ఆత్మకూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నర్వ మండల ప్రధాన కార్యదర్శి వివేకవర్ధన్ రెడ్డి, నాయకులు వెంకటేష్ గౌడ్, కోరం మహేష్ గౌడ్, కల్వాల గ్రామ నాయకుడు డబ్బా నర్సిములు, చంద్రకాంత్,గొల్లకుర్మ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయం దగ్గర శుక్రవారం తెలంగాణ ప్రభుత్వం పీఏసీఎస్ ల చైర్మన్, పాలకమండలి పదవీ కాలాన్ని మరో ఆరు నెలలు పొడిగించిన సందర్భాన్ని పురస్కరించుకొని సింగిల్ విండో పాలకమండలి సభ్యులు సీఎం రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దేవరకద్ర శాసనసభ్యుడు మధుసూదన్ రెడ్డి, డీసీసీబీ మహబూబ్ నగర్ చైర్మన్ విష్ణువర్ధన్ ల ఫ్లెక్సీలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పాలకమండలి సభ్యులు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ జితేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ శెట్టి నాయక్, డైరెక్టర్లు బుచ్చన్న గౌడ్, పులిందర్ నాయక్, నరసింహారెడ్డి, కృష్ణయ్య, జ్యోతి, రాజ వర్ధన్ రెడ్డి, వీబీ రాజు, కెంచె చంద్రశేఖర్, సేవకుల చంద్రశేఖర్, గోపి కొండమ్మ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## తహసీల్దార్ శ్రీనివాస్ కు అవార్డు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల తహసీల్దార్ బాకారము శ్రీనివాస్ కు ఉత్తమ తహసీల్దార్గా అవార్డు లభించింది.ఉద్యోగ(విధి)నిర్వహణలో మండల పరిధిలోని ప్రజలకు అత్యుత్తమ సేవలు అందజేసినందుకు శుక్రవారం జిల్లాలో నిర్వహించిన, 79వ,స్వతంత్ర దినోత్సవ వేడుకల్లో తెలంగాణ ఎక్సైజ్,పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు,ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి చేతుల మీదుగా తహసీల్దార్ శ్రీనివాస్ అవార్డు,ప్రశంసాపత్రాన్ని స్వీకరించారు.ఈ సందర్భంగా మండలానికి చెందిన వివిధ పార్టీల నాయకులు,పలువురు ప్రముఖులు,మండల పరిధిలోని వివిధ శాఖల ప్రభుత్వాధికారులు,తహసీల్దార్ కార్యాలయ అధికారులు సిబ్బంది తహసీల్దార్ శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపారు.

## ఉత్తమ పోలీస్ అవార్డు అందుకున్న ఎస్సై నవీద్



కృష్ణ మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని కృష్ణ మండలంలో ఎస్సై గా విధులు నిర్వహిస్తున్న ఎస్ఎం నవీద్ ఉత్తమ పోలీస్ సేవా అవార్డు అందుకున్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా విధి నిర్వహణలో అంకితభావం , నిబద్ధతతో ప్రజలకు అందించిన సేవలకు గుర్తింపుగా పశుసంవర్ధక డైయిరీ అభివృద్ధి, క్రీడా ,మత్స్యశాఖ మంత్రి వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ఎస్సై నవీద్ కు ఉత్తమ ప్రతిభ సేవా ప్రశంస పత్రాన్ని అందజేశారు. అనంతరం ఎస్పీ యోగేష్ గౌతమ్ ఎస్సై ను అభినందించి శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలు ,పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు ఎస్సై కు అభినందనలు తెలిపారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ శాంతి భద్రత పర్యవేక్షణలో ముందుంటూ రాబోయే రోజుల్లో ఉన్నత పదవుల్లో అధిరోహించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ సేవా అవార్డు అందుకోవాలని వారు ఆకాంక్షించారు. మండల ప్రజలు, సిబ్బంది సహకారంతో ఈ ఉత్తమ అవార్డును దక్కించుకున్నట్లు ఎస్సై నవీద్ తెలిపారు.

## ఎస్.ఎస్.కే. సమాజ్లో ఘనంగా సామూహిక వరలక్ష్మి వ్రతం



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని భవాని దేవి ఆలయంలో శ్రావణమాసం మూడవ శుక్రవారం సందర్భంగా సోమవంశీయ సహస్రార్జున క్షత్రియ సమాజ్ ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మి వ్రతం భక్తిపరవశంగా జరిగింది. మహిళలు సాంప్రదాయ వేషధారణలో పాల్గొని, పూలమాలలతో అలంకరించిన కలశాలను సమర్పించి భక్తిపూర్వకంగా పూజలు చేశారు. పూజారులు వేదమంత్రాల నడుమ ప్రత్యేక పూజలు, శాంతి హెూమం నిర్వహించి అమ్మవారికి మహానైవేద్యం సమర్పించారు. అనంతరం ప్రసాదాలను భక్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎస్.కె. సమాజ్ అధ్యక్షులు అశోక్ చౌదరి, మహిళా అధ్యక్షురాలు రాధా ప్రకాష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని వరలక్ష్మి ఆశీర్వాదాలను పొందారు.

## అవార్డు అందుకున్న ఎస్సై తిరుపాజి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా ఎస్పీ జానకి చేతుల మీదగా కోయిలకొండ మండల ఎస్సై తిరుపాజి ప్రశంస పత్రం అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోయిలకొండమండలంలో ప్రజలకు అందుబాటులో ఉండి నిరంతరం సేవలు అందించినందుకు అవార్డు రావడం సంతోషంగా ఉందని తెలియజేశారు. అదేవిధంగా జిల్లా ఎస్పీకి ధన్యవాదాలు తెలియజేశారు.

## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త ఆకస్మిక మృతి



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండల కేంద్రంలో చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త టౌన్ ఉపాధ్యక్షుడు మంగ దొడ్డి నాగ శేషు యాదవ్ ఆకస్మికంగా శుక్రవారం మధ్యాహ్నం బస్టాండ్ దగ్గర గుండెపోటుతోమృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీకి ఎనలేని సేవలు అందించిన వ్యక్తి అని స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా ఉదయం జెండా కార్యక్రమంలో అందరితోపాటు కలిసి ఉండి సాయంత్రానికి లేకపోవడంతో ఆ వార్త జీర్ణించుకోలేమని కాంగ్రెస్ కార్యకర్తలు ఆవేదన వ్యక్తం చేశారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## ఆర్మీ జవాన్కు ఘనసత్కారం.




**కల్వకుర్తి మేజర్న్యూస్:** కల్వకుర్తి పట్టణానికి చెందిన విశ్రాంత ఆర్మీ జవాన్ ఎండి మన్సూర్ను స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం విస్డం పాఠశాలలో పాఠశాల నిర్వాహకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు. దేశరక్షణలో ఆర్మీజవాన్ల కృషి వెలకట్టలేనిదని వారు కొనియాడారు, ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు కుడుముల రవీందర్ రెడ్డి, హైమద్ అలీ, ప్రిన్సిపల్ సింధు, పిఈటి శ్రీశైలం, సిబ్బంది హాజీ, అష్రాఫ్, అధ్యాపకులు తదితరులు ఉన్నారు.

## ద్వారకలో ఘనంగా విహెచ్ పి స్థాపన దినోత్సవం



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థాపన దినోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ద్వారకా స్కూల్లో స్థాపన దివస్ కార్యక్రమము ఘనంగా జరుపుకోవడం జరిగినది ఈ సందర్భంగా విహెచ్ పి నాయకులు మాట్లాడుతూ పరిషత్ లక్ష్యము, సేవ, సమసమాజ స్థాపన, ఆలయాల రక్షణ గురించి సనాతన ధర్మం గురించి మాట్లాడడం జరిగినది ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కన్నా శివకుమార్ నగర ఉపాధ్యక్షులు గిరీష్ మనసాని సందీప్ చక్రి విద్యార్థినీ విద్యార్థులు పాఠశాల అధ్యాపక బృందము పాల్గొనడం జరిగినది.

## నర్వ ఉన్నత పాఠశాలకు ప్రింటర్ వితరణ



**నర్వ మేజర్ న్యూస్:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్వ లో 2010-11 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు 23,000/- రూపాయలు విలువైన ప్రింటర్ ను పాఠశాలకు విరాళంగా అందించారు.79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమం గోడల హరీష్ ఆధ్వర్యంలో వారి మిత్ర బృందం ప్రధానోపాధ్యాయులు పి. మధుసూదన్ కి అందజేశారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్ మాట్లాడుతూ విద్యార్థుల సౌలభ్యం కోసం ప్రింటర్ అవసరమని కోరిన వెంటనే బహుకరించిన 2010-11 పూర్వ విద్యార్థులకు పాఠశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధికి నిరంతరం సహకరిస్తున్న గ్రామస్తులు, వారు చూపిస్తున్న ఆదరాభిమానాలు, మా విద్యార్థుల చదువుకు ఇస్తున్న ప్రోత్సాహం మరువలేనిది అన్నారు.విద్యార్థులందరూ మంచి చదువులు చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకొని తాము చదువుకున్న పాఠశాలకు, గ్రామానికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు మధుసూదన్, ఉపాధ్యాయులు మల్లేష్, మన్యం, రాజు, ప్రకాష్, శ్రీశైలం, శ్రీనివాసులు, మురళి ప్రసాద్, విజయలక్ష్మి, స్నేహ, అబ్దుల్ సలీం, సురేష్, స్వరూప, పూర్వ విద్యార్థులు భార్గవ్, నరేష్, నర్సింహ పాల్గొన్నారు.

## ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**కోస్గి మేజర్ న్యూస్:** పట్టణ, మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయలలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ కార్యాలయం, పోలీసుస్టేషన్, తహశీల్దార్ కార్యాలయం, మండల పరిషత్ కార్యాలయం,మండల విద్యా వనరుల కేంద్రం,గ్రంథాలయం,ప్రభుత్వ కళాశాల,డిగ్రీ కళాశాల, ఇంజనీరింగ్ కళాశాల,ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. స్థానిక శివాజీ చౌరస్తాలో యువజన సంఘాల ప్రతినిధులు జండా కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాలలో విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకంచేసిన డైరెక్టర్ వంశీచందర్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం పాలకవర్గం కాలపరిమితిని మరో ఆరు నెలలు గడువు పొడిగించడం పట్ల డీసీసీబీ డైరెక్టర్, కొత్తకోట పీ.ఏ.సీ.ఎస్ అధ్యక్షుడు కొట్టం వంశీధర్ రెడ్డి శుక్రవారం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాలకవర్గం సభ్యులు రాష్ట్ర ముఖ్యమంత్రి గౌరవ శ్రీ రేవంత్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. చైర్మెన్ మాట్లాడుతూ.. రైతులకు మరింత సేవ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం మరో మారు అవకాశం కల్పించడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## పెద్దమందడి సిపిఎస్ స్కూల్లో విద్యార్థులకు బహుమతులు అందజేసిన ఏఆర్ పోలీస్



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** బోయిని శేఖర్ యాదవ్ ఎ ఆర్ పోలీస్ బహుమతులు ప్రచురణార్థం దాతకు వందనం. శనివారం రోజు సిపిఎస్ పెద్దమందడి పాఠశాల విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలకు సంబంధించిన బహుమతుల ను ఇప్పించడం జరిగింది. కావున పెద్దమందడి ప్రైమరీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థుల పక్షాన వారికి ప్రత్యేక కృతజ్ఞతాభివందనాలు తెలిపినారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**నవాబుపేట్ మేజర్ న్యూస్ :** 79వ, భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలో శుక్రవారం ఘనంగా జరిగాయి.తహసీల్దార్ కార్యాలయంలో, మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో తహసిల్దార్ శ్రీనివాస్,వ్యవసాయ మార్కెట్ యార్డ్ కేంద్రంలో మార్కెట్ చైర్మన్ హరలింగం, ఎంపీడీవో కార్యాలయంలోఎంపీడీవో జయరాం నాయక్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ మాడెమోని నరసింహులు, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ విక్రమ్,ఎమ్మార్వోలో ఎంఈఓ నాగ్యా నాయక్,అగ్రికల్చర్ ఏవో కార్యాలయం ఏవో కృష్ణ కిషోర్,రైతు వేదికలో ఏఈఓ ఆనంద్,గ్రంథాలయ కార్యాలయంలో లైబ్రేరియన్ వెంకటేష్,మండల మహిళా సమైక్య కేంద్రంలో అధ్యక్షులు అనిత,వ్యవసాయ మార్కెట్ యార్డ్ అసోసియేషన్ అధ్యక్షులు బచ్చు బాలరాజ్,ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ శ్రవణ్ కుమార్,కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ మాధవిలు జెండా ఆవిష్కరణలు చేశారు. ఈసందర్భంగా స్వాతంత్ర సమరయోధులు నిర్వహించిన స్వాతంత్ర ఉద్యమాల గురించి,వారి త్యాగం గురించి, వారి యొక్క ఆశయ సాధనకు మన అందరం కృషి చేయాలని పలువురు నాయకులు అధికారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, మహిళా సహకార సంఘం సభ్యులు,వివిధ శాఖల ప్రభుత్వ అధికారులు, గ్రామ పెద్దలు యువకులు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**అడ్డాకుల,మేజర్ న్యూస్ :** అడ్డాకుల మండలంలో శుక్రవారం అధికారులు, విద్యార్థులు, ప్రజాప్రతినిధులు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు బ్యాంకులు, సింగిల్ విండో కార్యాలయం, మహిళా సమైక్య కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడి సెంటర్లు, ఎంపీడీవో, తహసీల్దార్ కార్యాలయాల దగ్గర అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా ఆదర్శ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను ఎగురవేశారు. విద్యార్థులకు స్వీట్లు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. పీఎం శ్రీ అడ్డాకుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎన్ సీపీ విద్యార్థులు పెరేడ్ నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్, ఎంపీడీవో, సింగిల్ విండో అధ్యక్షుడు జితేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నాగార్జున రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.



**చిన్నచింతకుంట. మేజర్ న్యూస్ :** 79 వ స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని శుక్ర వారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట తహసిల్దార్ కె ఎల్లన్న ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఎంపీడీవో సుధాకర్ రెడ్డి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై రామ్ లాల్ నాయక్ మండల వ్యవసాయ అధికారి కార్యాలయం. రాజేష్ ఖన్నా. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శిరీష మండల మహిళా సమాఖ్య కార్యాలయం ఎదుట అధ్యక్షురాలు అరుణ గ్రామపంచాయతీ కార్యాలయం పంచాయతీ కార్యదర్శి సంతోష్. ఎస్సి హాస్టల్. వార్డెన్. విజయ్ కుమార్. బీసీ హాస్టల్. వార్డెన్. రాములు. కేజీబీవీ. ఎస్. ఓ హేమలత విద్యుత్ కార్యాలయం ఏ ఈ సురేష్ బాబు ప్రభుత్వ ప్రైవేటు .పాఠశాలల్లో అంగన్వాడీ కేంద్రాలలో ప్రధానోపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు జాతీయ జెండాను ఎగరవేశారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు యువకులు మహిళలు పాల్గొన్నారు.



**చిన్న చింతకుంట మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం చిన్నచింతకుంట సాందీప పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో గ్రామంలో తిరుగుతూ చూపరులను ఆకట్టుకున్నారు. ఈ ర్యాలీలో %ూ ×% రామ్ లాల్ నాయక్ పాల్గొని వేషధారణ వేసిన చిన్నారులకు సెకండ్ ఇస్తూ అభినందనలు తెలిపారు. అనంతరం 79వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేషధారణ వేసిన చిన్నారులలో భరతమాతగా అనూష, తెలుగు తల్లిగా జ్ఞానేశ్వరి, ఝాన్సీ లక్ష్మీబాయిగా సంస్కృతిక, మహాత్మా గాంధీగా సందీప్, అల్లూరి సీతారామరాజుగా కిషోర్,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గా చైతన్య, సుభాష్ చంద్రబోస్ గా సుశాంత్ నెహ్రూగా విశ్వనాథ్ భగత్ సింగ్ గా మోహన్ సాయి కృష్ణ మరియు మదర్ థెరిస్సా గా సీయోననిస్సి తమ తమ పాత్రలతో గ్రామ పురవీధులలో తిరుగుతూ గ్రామస్తులను ఆకర్షించారు. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ కాంతయ్య ప్రిన్సిపాల్ కృష్ణయ్య ఉపాధ్యాయులు సుధాకర్ నవీన్, రేవతి, కవిత, రాగిణి, ఫాతిమా, శ్రీలత, మేఘన,మసుధ, రేఖ,సీమశిరిన్, సమ్రీన్ బేగం,సునీత పాల్గొన్నారు.

## అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు బూట్లు పంపిణీ



**మహమ్మదాబాద్, మేజర్న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవ పురస్కరించుకొని, మండల పరిధిలో వివిధ గ్రామాలలో పాఠశాలలో తాసిల్దార్ కార్యాలయంలో పోలీస్ స్టేషన్లో రెపరెపలాడుతున్న మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. గాధిర్యాల్ గ్రామంలో పంచాయతీ కార్యాలయంపై స్పెషల్ ఆఫీసర్ మోతిమ్ జెండాను ఎగరవేశారు.అనంతరం అంగన్వాడి సెంటర్ లో పాఠశాలలో జరిగే జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఉపాధ్యాయుడు రాములు మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెరుగైన విద్యను అందిస్తామన్నారు. గత సంవత్సరంలో విద్యార్థుల సంఖ్య కంటే ఈసంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిందన్నారు. అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జి చంద్రయ్య మాజీ ఉపసర్పంచి బి రామకృష్ణ వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలను శ్రద్ధతో విని తమ గ్రామానికి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు విద్యార్థులు మంచి పేరు తేవాలన్నారు.మా గ్రామం తరపున ఈసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగే విధంగా గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రులు కృషి చేశామన్నారు. ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు. ఈ సంవత్సరంలో జనవరి 26 గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా పాఠశాల విద్యార్థులకు షూజు బూట్లు పంపిణీ చేస్తామని అంబేద్కర్ యువజన సంఘం తరపున హామీ ఇచ్చారు.ఇచ్చిన మాటను గుర్తుపెట్టకొని విద్యార్థులకు బూట్లు షోజు పంపిణీ చేసిన సందర్భంగా ఉపాధ్యాయుల బృందం ప్రత్యేకంగా అంబేద్కర్ యువజన సంఘం సభ్యులందరికీ అభినందనలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ మోతిమ్, పంచాయతి సెక్రటరీ హాజీ,మాజీ ఉపసర్పంచి బి రామకృష్ణ, ఎంపిటిసి కోట్ల రాములమ్మ,హెడ్మాస్టర్ మహేశ్వర్, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మీకాంత్ రెడ్డి,జి కృష్ణయ్య,జి చంద్రయ్య,జి అంజలయ్య గ్రామ పెద్దలు యువకులు సంఘం సభ్యులు ఉపాధ్యాయుల బృందం అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని ఖాన్ దొడ్డి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అంతకుముందు గ్రామంలోని పురవీధుల్లో విద్యార్థులతో ప్రభాత్ భేరీ ర్యాలీ నిర్వహించారు. ఆట పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ పెద్దల చేతుల మీదుగా బహుమతులు అందజేసి, స్వీట్లు పంపిణీ చేశారు. వివిధ రకాల వేషధారణలో చిన్నారులు అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి.రాఘవేంద్ర, ఉపాధ్యాయులు మోహన్,మాజీ సర్పంచ్ జయలక్ష్మి తిప్పయ్య, పంచాయతీ కార్యదర్శి శివరాజ్, బిజెపి మండల మాజీ అధ్యక్షులు శ్రీనివాసులు,మాంతేషా స్వామి,మాజీ ఉప సర్పంచ్ అశోక్,ఆనంద్ ,దత్తు, వెంకటేష్,శివాజీ, మల్లిఖార్జున్ తిమ్మప్ప, అంగన్వాడి టీచర్,యువకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోనే విద్యార్థులకుఉజ్వల భవిష్యత్తు
## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పి .రాజశేఖర్ రెడ్డి



**కోయిలకొండ మేజర్న్యూస్:** విద్యతోనే విద్యార్థులకుఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందని కాంగ్రెస్ సీనియర్ నాయకులు పి.రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అంకిళ్ళ గ్రామ పంచాయతీ ప్రభుత్వ పాఠశాలలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ ట్రైనర్ అచ్చయల వెంకట్ రెడ్డి రచించిన స్పోకెన్ ఇంగ్లీష్ పుస్తకాలు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. చదువుకు పేదరికం అడ్డుకకూడదని, విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆయన తెలిపారు. ఎమ్మెల్యే పర్ణిక రెడ్డి స్ఫూర్తితోనే సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నామని రాజశేఖర్ రెడ్డి తెలిపారు. త్వరలోనే ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ ప్రొజెక్టర్ ను ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. ప్యరస్కరించుకొని నారాయణపేట జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ సి క్తా పట్నాయక్,జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పి.యోగేష్ గౌతం,జిల్లా పరిషత్ కార్యాలయంలో జెడ్పీ సి ఈ ఓ జ్యోతి,ఆర్డీవో కార్యాలయం లో ఆర్డీవో రాంచందర్,మున్సిపాలిటీ కార్యాలయంలో కమిషనర్ భోగేశ్వర్లు జాతీయ పతాకా న్ని ఆవిష్కరించారు. అలాగే అన్ని ప్రభుత్వ కార్యాలయా లు,విద్యాసంస్థలలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్,ఎస్పి. ప్రజలకు, జిల్లా అధికారుల కు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపినారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు ఎందరో త్యాగధనుల ఫలితం, నేడు దేశ ప్రజలంతా స్వేచ్ఛ వాయు వులు పిలుస్తూ స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటు మని అన్నారు.వారి ఆశయ సాధనకు అందరూ కంకణ బద్దులు కావాలని కోరారు.



**కృష్ణ మేజర్ న్యూస్ :** ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్య అని ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ అన్నారు. మండలంలోని కున్ని ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్ జాతీయ జెండాను ఎగురవేశారు. చిన్నారులు వివిధ రకాల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు గ్రామ పెద్దల అధ్వర్యంలో బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీ హైస్కూల్ హెచ్ఎం సంతోషి, ప్రధానోపాధ్యాయులు నల్లే శివరాజ్, అఖిల పక్ష నాయకులు నీలకంఠరావ్, యం. రాంచందర్, క్షీరలింగప్ప,సోమశేఖర్ గౌడ్, రాంచందర్, నల్లే నర్సప్ప, పిట్టల సిద్దప్ప,ఆంజనేయులు గౌడ్,శివరాజప్ప సౌకరి,అన్వర్, సుదర్శన్, పల్లె సురేష్, బాలరాజు, సిద్రం,శరణప్ప,చంద్రశేఖర్, కుమ్మలప్ప,ఉపాధ్యాయు బృందం,యువకులు సురేష్, శంకర్, హన్మంతు, వన్నెష్, సురేష్, చందు,విద్యార్థులు పాల్గొన్నారు.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** 79 వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మొగల్ మడ్కా గ్రామంలోని జడ్పీ ఎచ్ ఎస్ పాఠశాలలో ఘనంగా జరిగాయి. జాతీయ పతాకావిష్కరణ వేడుకలలో జి ఎచ్ ఎం/ఎం ఈ ఓ. ఎస్ కృష్ణారెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనురాధ, మాజీ సర్పంచ్ మహిపాల్, మాజీ ఉప సర్పంచ్ బుగ్గప్ప, గ్రామ పంచాయతీ సెక్రటరీ రాఘవ కృష్ణ. గ్రామ పెద్దలు జగదీష్ గౌడ్, సాయిలు గౌడ్, నర్సింలు, పి ఎస్ ఎచ్ ఎం అరుణ, ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ కార్యకర్తలు,గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థు తల్లిదండ్రులు,తదితరులు పాల్గొన్నారు. ఎం ఈ ఓ కృష్ణారెడ్డి అధ్యక్షతన 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు మండల కేంద్రంలోని ఎం ఆర్ సి భవనంలో ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో స్టాఫ్ మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆశన్ పల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 79 వ స్వాతంత్ర దినోత్సవ 15 వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు భారత్ మాత కి జై, జై జవాన్, జై కిసాన్ నినాదాలతో దేశ భక్తిని చాటారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ ఎందరో దేశభక్తుల, ప్రజల ప్రాణ త్యాగాల ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. ఇట్టి కార్యక్రమం లో రవీందర్ రెడ్డి,నారాయణ రెడ్డి,సురేష్,రాజేందర్ రెడ్డి,సాయి, విజయ్ పాఠశాల ఉపాధ్యాయులు ఆనంద్, మహేష్, శారద పంచాయతీ కార్యదర్శి కళావతి గ్రామ పెద్దలు, ప్రజలు, యువకులు, మహిళలు, బాలబాలికలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని బిజెపి జిల్లా కార్యాలయం డికె.బంగ్లాలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఎందరో వీరులు తమ ప్రాణలను పణంగా పెట్టి దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బొటే, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్లు బండల వెంకట రాములు, బలిగేరా శివారెడ్డి,రాష్ట్ర మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు బండల పద్మావతి ,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ ,హర్ ఘర్ తిరంగా కన్వీనర్ సమత, శ్యామ్ రావ్, బిజెవైఎం జిల్లా అధ్యక్షుడు మీర్జా పురం వెంకటేశ్వర రెడ్డి, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు దేవదాస్, మండల అధ్యక్షుడు శ్రీనివాసులు, మహిళ మోర్చా భారతి ,శోభారాణి,బిజెపి సీనియర్ నాయకులు అనిల్, డబ్బిలేటి నరసింహ, మోహన్ రెడ్డి, గాంజసాయి, రమేష్, గీత రెడ్డి, రజక నరసింహ, బాలేశ్వర్ రెడ్డి బబుల్ రెడ్డి, శంకర్, తదితరులు ఉన్నారు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని రియల్ ఎస్టేట్ కార్యాలయంలో రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ అధ్యక్షుడు కొత్తపల్లి ఆంజనేయులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా రియల్ ఎస్టేట్ ఏజెంట్ అసోసియేషన్ మరియు సంఘం సభ్యులు, ఏజెంట్లు,వ్యాపారవేత్తలు, బిల్డర్స్, తదితరులు పాల్గొన్నారు.



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల కో – ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ జూనియర్ కళాశాల కో ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ జి.వీరన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.తరగతి గదులను అందంగా అలంకరించిన విద్యార్థులకు ప్రథమ,ద్వితీయ ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ రెడ్డి, సృజన, పవన్ కుమార్, కలీముల్లా జి.శేఖర్, శేఖర్ నాయక్, సుతారి గోపి,బాలకృష్ణ, శివశంకర్, వీరేశం, శిరీష, సుజాత, అంజనమ్మ, పర్వీనా, సూరి అధ్యాపక అధ్యాపక బృందం పాల్గొన్నారు.



**కేటిదొడ్డి మేజర్‌న్యూస్:** మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రభుత్వ, ప్రవేట్ పాఠశాలలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులు పాఠశాలలో విద్యార్థులతో పాటు ప్రజలకు స్వాతంత్య దినోత్సవం గురించి వివరించారు. అనంతరం ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసి స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ వేడుకల్లో వివిధ శాఖలకు చెందిన అధికారులు,ఉపాధ్యాయులు, విద్యార్థులు, ప్రజలు, యువత పాల్గొన్నారు.



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు హనుమంతు నాయుడు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా పార్టీ కార్యాలయం నందు పార్టీ నాయకులు మరియు అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు తో కలిసి,బాసు హనుమంతు నాయుడు జాతీయ జెండాను ఎగురవేశారు. అంతక ముందు, గాంధీజీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకి మరియు పార్టీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగర్ దొడ్డి వెంకట రాములు,మాజీ జడ్పీటీసీ బాసు శ్యామల, జి.రాఘవేంద్ర రెడ్డి, ఆర్.కిషోర్, ఆతుకూరి రెహమాన్, శ్రీ రాములు,రాజా రెడ్డి,పచర్ల శ్రీనివాసులు, సోమశేఖర్ రెడ్డి,కురవ పల్లయ్య, డి.శేఖర్ నాయుడు, గంజిపేట రాజు,ఎస్.రాము నాయుడు, రామకృష్ణ ముదిరాజు, టవర్ ఆటో ముక్బుల్, చక్రధర్ రెడ్డి, వెంకటేష్ నాయుడు, ఎండి.మాజ్, మహదేవప్ప, వీరేష్ గౌడ్, జగదీష్, ముని మౌర్య, పరశు రాముడు, అబ్రహం, నరసింహులు, గోవిందు, రజిని బాబు, గొనుపాడు రాము, నాగరాజు, వీరేష్ మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** పట్టణంలోని అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవస్థ ప్రముఖ సురేష్, జిల్లా కార్యాలయ కార్యదర్శి నరేష్,నగర ఉపాధ్యక్షులు నరేష్ పటేల్, జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ సురేష్, ఎం.ఏ.ఎల్.డీ కళాశాల అధ్యక్షుడు రఘువంశీ, ఉపాధ్యక్షులు తేజ, కార్యదర్శి నితిన్, నరేంద్ర, వంశీ కౌశిక్, వరుణ్, చంద్రశేఖర్,రాకేష్,ఏబీవీపీ కార్యకర్తలు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక, డైరీ అభివృద్ధి, క్రీడలు, యువజన సేవలు, మత్స్యశాఖ మంత్రి డా. వాకిటి శ్రీహరి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి అనంతరం మంత్రి మాట్లాడుతూ... స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగా మనం స్వేచ్ఛాయుత భారతదేశంలో జీవించగలుగుతున్నాం. వారి సేవలను ఎప్పటికీ మరిచిపోకూడదు,అని అలాగే, రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం, సమగ్రాభివృద్ధి, సమానత్వ లక్ష్యాలతో కృషి చేస్తుందని, రైతులు, యువత, మహిళలు తదితర అన్ని వర్గాల అభ్యున్నతికి పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నదని వివరించారు.జాతీయ పతాకం కింద మనమంతా ఐక్యంగా ఉన్నామనే సందేశాన్ని గుండెల్లోనూ,నిలుపుకోవాలి. దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరి పాత్ర అమూల్యం అని మంత్రి అన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఉత్సాహ భరితంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మార్వో చింత రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, ఎంపీడీవో కార్యాలయంలో ధనుంజయ గౌడ్, గ్రామపంచాయతీ కార్యాలయంలో శ్రీనివాసరావు పతాకాన్ని ఎగురవేశారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఎస్ ఐ వి రమేష్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రమావత్ సంతోషి జెండా ఆవిష్కరించారు. స్థానిక పాఠశాలల్లో విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశాభివృద్ధి కోసం కృషి చేయాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు.




**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జనసేన పార్టీ మక్తల్ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ మణికంఠ గౌడ్ జాతీయ పతాక ఆవిష్కరించి మాట్లాడుతూ...మన దేశానికి స్వాతంత్ర్యం అంత సులబంగా రాలేదు ఎందరో మహనీయుల పోరాటం త్యాగాల వల్ల మనకు స్వాతంత్రం రావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కదుకుంట్ల గ్రామపంచాయతీ దగ్గర 79 వ స్వాతంత్ర దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. చిన్నారులు స్వాతంత్ర దినోత్సవ సమరయోధుల వేషధారణ తో జండావిష్కరణ కార్యక్రమానికి చేరుకున్నారు గ్రామపంచాయతీ ఆవరణలో భారతదేశ స్వాతంత్రానికి కారణమైన సమరయోధులను గుర్తుచేసుకొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ ఆచారి బాలకృష్ణ, రవికిరణ్, తిరుపతయ్య గౌడ్,బాలరాజు, రాములు, మనీష్ ఫీల్డ్ అసిస్టెంట్ మాధవి, బుచ్చమ్మ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రం లో 79 వ స్వాతంత్ర దినోత్సవంను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ లక్ష్మి దేవి ఆధ్వర్యంలో జండావిష్కరణ కార్యక్రమానికి నిర్వహించారు.లక్ష్మి దేవి కొంతమంది విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఆమె తో పాటు కార్యాలయ సిబ్బంది,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పర్వతాలు పాల్గొన్నారు. మండల కేంద్రంలోని 33 కె వి, విద్యుత్ ఉపకేంద్రం దగ్గర విద్యుత్ ఏ ఇ శ్రీశైలం ఆధ్వర్యంలో జండావిష్కరణ కార్యక్రమానికి నిర్వహించారు. అయనతో పాటు మండల విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు.



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** పెద్దమందడి మండలంలోని మోజర్ల గ్రామంలో ఉద్యాన కళాశాలలో ఘనంగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు స్థానికంగా ఉద్యాన రైతులకు శాస్త్రీయ సూచనలు, సలహాలు ఇచ్చేందుకు గాను కళాశాల ఆధ్వర్యంలో యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్లు కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ పిడిగం సైదయ్య తెలిపారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కళాశాల కళాశాలలో జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉద్యాన పంటలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, అలాగే ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిధిలోని ప్రతి ఉద్యాన రైతుకు సలహాలు, సూచనలు ఇవ్వడానికి కళాశాల వాట్సాప్ గ్రూప్ మరియు యూట్యూబ్ ఛానల్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దీని ద్వారా రైతులకు కాలానుగుణంగా ఏ ఏ పంటలు వేసుకోవాలి, వాటికొచ్చే తెగుళ్లు, నివారణ గురించి రైతులకు తెలియ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ ఏ డాక్టర్ శంకర్ స్వామి, జె. శ్రీనివాస్, కే. భాస్కర్, డాక్టర్ పి. గౌతమి, డాక్టర్ జి. విద్య, బోధన, ఇతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయం ముందు తాసిల్దార్ పాండు నాయక్ ఎంపీడీవో కార్యాలయం ముందు ఇన్చార్జి ఎంపీడీవో భవాని పోలీస్ స్టేషన్ నందు ఎస్ఐ నరేష్ కుమార్ జాతీయ జెండా ఎగురవేశారు అదేవిధంగా జూనియర్ కళాశాల నందు ప్రిన్సిపాల్ అంజయ్య ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ చాంద్ పాషా జడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల ముందు హెచ్ఎం రాందేవ్ రెడ్డి జెడ్ పి హెచ్ ఎస్ బాలికల పాఠశాల ముందు హెచ్ఎం టీ విజయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్ర హం దగ్గర మాజీ సర్పంచ్ శ్రీనివాసులు జెండాను మాత్మ గాంధీ విగ్రహం దగ్గర జి శేఖర్ లుఎగురవేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు లగిశెట్టి ప్రకాష్ 15 వేల రూపాయలు రవికాంత్ శర్మ 15 వేల రూపాయలు అందజేశారుఅన్ని ప్రభుత్వ కార్యాలయం ముందు ఆయా అధికారులు జండా ఎగరవేశారు.

# ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**పాలమూరు మేజర్‌న్యూస్:** మహబూబ్ నగర్ పట్టణంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. నగరంలోని పలు రాజకీయ పార్టీలు,ప్రభుత్వ, ప్రైవేటు, విద్యాసంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, మెడికల్, నర్సింగ్ కళాశాలలు, ఆయా కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఆవిష్కరించారు. స్వాతంత్ర ఉద్యమ అమరవీరులు, నాయకులు, స్వాతంత్ర పోరాటం వివరాలు, త్యాగాలను గుర్తు చేసుకున్నారు.

**ఎస్వీఎస్ ఆసుపత్రి మెడికల్ కళాశాలలో :** పట్టణంలోని ఏనుగొండ ఎస్వీఎస్ ఆసుపత్రి, మెడికల్ కళాశాల ప్రాంగణంలో ఎస్వీఎస్ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ రెసిడెన్షియల్ ప్రెసిడెంట్ రామ్ రెడ్డి ఆధ్వర్యంలో హరి ప్రసాద్, కేపీ జోషి లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మెడికల్ కళాశాల విద్యార్థినీలు స్వాతంత్ర ఉద్యమ నేపథ్యాన్ని వివరిస్తూ ప్రదర్శించిన నృత్య రూపకం, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆస్పత్రి వైద్యులు, హెచ్ ఓ డి లు, ప్రొఫెసర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

**గెలాక్సీ పాఠశాలలో :** కర్రస్పాండెంట్ భాను ప్రకాష్ ఆధ్వర్యంలో విద్యార్థులు జాతీయ జెండాలు చేతబట్టి, స్వాతంత్ర ఉద్యమ కారులు, వీరుల వేషధారణలో, వెంకటేశ్వర కాలనీ వీధుల్లో బ్యాండ్ మేళాలతో ప్రదర్శన చేపట్టి అనంతరం పాఠశాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి వేడుకలు నిర్వహించుకున్నారు.

**శ్రీ అక్షర, శ్రీ బాలాజీ పాఠశాలలో :** పాఠశాలల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కరస్పాండెంట్ చంద్రప్రకాశ్ స్వాతంత్ర్య దినోత్సవం గొప్పతనంపై ఉపన్యాసించారు. విద్యార్థులు ధరించిన స్వాతంత్ర్య పోరాట వీరుల వేషధారణలు ఎంతో ఆకట్టుకున్నాయి. క్రీడలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. సాంస్కృతిక నృత్య ప్రదర్శనలు అలరింప చేశాయి. పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు సిబ్బంది పాల్గొన్నారు.

**అక్షర పాఠశాలలో:** స్థానిక కురిహిని శెట్టి కాలనీలోని అక్షర పాఠశాల కరస్పాండెంట్ రమా మొగులప్ప, ప్రిన్సిపల్ రామకృష్ణ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సంస్కృతిక కార్యక్రమాలు ఆలరింపజేశాయి. ఉపాధ్యాయులు రవీందర్, రాజు శ్రీకాంతు స్రవంతి నఫీస్ లక్ష్మి, సుజాత కృష్ణవేణి పాల్గొన్నారు. వెంకటేశ్వర కాలనీ హమ్మింగ్ బర్డ్స్ పాఠశాల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. రెస్పాండెంట్ నవీన్, ప్రిన్సిపల్ తేజోమయి, ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

**పద్మాలయ పాఠశాలలో:** పట్టణంలోని శ్రీనివాస్ కాలనీ పద్మాలయ హై స్కూల్ కరస్పాండెంట్ వంశి మోహన్ రెడ్డి, స్వాతంత్ర ఉద్యమకారుల వేషధారణ , దేశభక్తిని చాటుతూ ప్రదర్శన చేపట్టారు. ఉపాధ్యాయబృందం విద్యార్థులు పాల్గొన్నారు. సిఐటియూ జిల్లా కార్యాలయంలో జరిగిన పంద్రాగస్టు దినోత్సవంలో నాయకుల కురుమూర్తి, కిల్లేగోపాల్, తెలంగాణమెడికల్ రిప్రజెంటేటివ్ సేల్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రసాద్, జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, కార్యదర్శి శోభన్, నాయకులు చంద్రకాంత్ రాజ్ కుమార్ పాల్గొన్నారు.

**సిపిఎం జిల్లా కార్యాలయం ప్రాంగణంలో:** ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఏ రాములు 79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లతో కార్మికుల పని గంటలు పెంచి, వేతనాలు పెంచకుండా,కార్మిక, కర్షక వ్యతిరేక పాలన సాగిస్తుందని స్వాతంత్ర ఉద్యమ స్ఫూర్తితో కార్మిక హక్కుల కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నాయకులు గోపాల్, కురుమూర్తి, చంద్రకాంత్, రాజ్ కుమార్ ఖమర్ అలీ,మోహన్ మాణిక్యం రాజు, విష్ణు, సురేష్ నందు, ఈశ్వర్ పాల్గొన్నారు. దివిటిపల్లి డబల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక అధ్యక్ష కార్యదర్శులు సురేందర్ రెడ్డి, కడియాలమోహన్ ఆధ్వర్యంలో కాలనీ యువకులు ప్రజలతో కలిసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఆర్మీ జవాన్ ప్రవీణ్ ఆవిష్కరించారు. రాజ్ కుమార్, బస్వరాజ్, గాలన్న, ప్రవీణ్, శశి కుమార్, వెంకటేష్, జ్ఞానేశ్వర్, భాను, హాజీ , మహిమూద్, ఆనంద్ పాల్గొన్నారు. జిల్లా కోర్టు ప్రాంగణంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా కోర్టు భవనంపై జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. అంతకన్నా ముందే పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు.అనంతరం మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేశారు. ఈసందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాపిరెడ్డిమాట్లాడుతూ భారతదేశానికి మహనీయులు అందించిన స్వాతంత్ర ఫలాలను మనం అనుభవిస్తున్నామని, వారి త్యాగాలను ఎల్లవేళలా గుర్తించుకొని వారి ఆశలకు అనుగుణంగా ముందుకు సాగాలని కోరారు. కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా జడ్జి కళ్యాణ్ చక్రవర్తి ఎస్సీ ఎస్టీ కోర్టు న్యాయమూర్తి శారదాదేవితో పాటు మొబైల్ ఎక్సైజ్ న్యాయమూర్తులు మునావర్ హుస్సేన్, రవిశంకర్ న్యాయశాఖ సిబ్బంది న్యాయవాదులు పాల్గొన్నారు. అనంతరం న్యాయవాదుల సంఘం కార్యాలయం భవనంపై అధ్యక్షులు అనంతరెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా న్యాయావాదుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన పలు క్రీడా పోటీ ల్లో విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో న్యాయమూర్తులు, సీనియర్ జూనియర్ మహిళ న్యాయవాదులు, న్యాయశాఖ సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీడీ జానకి జాతీయ జెండాను ఆవిష్కరించి, గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం
































ఆమె మాట్లాడుతూ మనకు లభించిన స్వాతంత్ర్యం ఎంతోమంది మహనీయుల ప్రాణత్యాగ ఫలితమని,వారి త్యాగాన్ని గుర్తుంచుకొని, దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ తమ వంతు పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.పోలీసు సిబ్బంది తమ విధుల్లో నిబద్ధత, క్రమశిక్షణ, ప్రజా సేవకు కట్టుబడి పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రత్నం,సురేష్ కుమార్, డిఎస్పీలు వెంకటేశ్వర్లు,రమణా రెడ్డి, శ్రీనివాసులు, ఏవో రుక్మిణి భాయి, 1 టౌన్, టు టౌన్, రూరల్ సీఐలు, ఆర్ ఐ లు, ఎస్సైలు,సిబ్బంది మరియు సిబ్బంది పాల్గొన్నారు.

**సిపిఐ ఆధ్వర్యంలో...** 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఆ పార్టీ జిల్లా కార్యాలయం ఎదురుగా జిల్లా కార్యదర్శి బాల్ కిషన్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారం కోసం ప్రజాస్వామ్య వ్యవస్థను ఖూనీ చేస్తూ ఎన్నికల వ్యవస్థను విధ్వంసం చేస్తున్న ఓట్ల చోర్ వివాదంపై నైతిక బాధ్యత వహించి ప్రధాని మోడీ తక్షణమే రాజీనామా చేయాలన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సురేష్, డి.రాము, కె.పద్మావతి, జిల్లా నాయకులు పాల్గొన్నారు.

**డివైఎస్ వై కార్యాలయంలో......** స్వాతంత్ర దినోత్సవాల్లో భాగంగా జాతీయ జెండాను డివైఎస్ఓ శ్రీనివాస్ ఆ సంస్థ కార్యాలయ ఎదురుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎంతోమంది అమరుల ప్రాణాలొడ్డి సాధించిన స్వాతంత్రాన్ని పూర్తిగా తీసుకొని క్రీడాకారులుగా తయారు కావాలని మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో సూపర్ ఇండెంట్ రాజ గోపాల్, సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రెడ్డి, వివిధ క్రీడా సంస్థల ప్రతినిధులు, క్రీడాకారులు కోచ్లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎన్ని కుట్రలు చేసినా దేశ ప్రజల గుండెల్లో నరేంద్ర మోదీని తొలగించలేరు : బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రోజు బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా 79 మీటర్ల భారీ త్రివర్ణ పతాకంతో జిల్లా పార్టీ కార్యాలయం నుండి బయలుదేరిన భారీ తిరంగా ర్యాలీ వివేకానంద చౌరస్తా రాజీవ్ చౌక్ బస్ డిపో రోడ్ నుండి గంజి రోడ్ మీదుగా పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ర్యాలీని ముగించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి బీజేపీ జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి కాంగ్రెస్ పాలనలో దేశం అన్ని రంగాల్లో ధ్వంసం కాబడ్డదని గత 11 యేళ్ళలో ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను సమన్వయం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో మూడవ స్థానంలో నిలబెట్టాడని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి సబ్బిరెడ్డి వెంకట్ రెడ్డి మాజీ జడ్పీ చైర్మన్ ఆర్.లోక్నాథ్ రెడ్డి స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు బి.శ్రీశైలం,చిత్తారి ప్రభాకర్ పి అలివేలమ్మ రామన్నగారి వెంకటేశ్వర్ రెడ్డి బండారు కుమారస్వామి విష్ణువర్ధన్ రెడ్డి జె.బి వెంకట్ సుమిత్రమ్మ కేతూరి బుడ్డన్న బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు పెద్దిరాజు, శ్రీనివాస్ గౌడ్, వారణాసి కల్పన ఉపాధ్యక్షులు గోర్ల బాబురావు మొరార్జీ నాయక్ జిల్లా కార్యదర్శులు జంగం సురేందర్ కాటమోని కృష్ణ గౌడ్ వనపర్తి జిల్లా మీడియా అధికార ప్రతినిధి గజరాజుల తిరుమలేష్ కార్యాలయ కార్యదర్శి కుమార్ వెంకటేష్ నాయుడు సుగూరు లక్ష్మీ సుగురు రాములు కేశవ చారి ద్వారపోగు సుబ్రహ్మణ్యం బండి పుష్ప రాఘవేందర్ నాయుడు భూపతి గౌడ్ గౌని కాడి ఆంజనేయులు ఆనంద్ సాగర్ కొమ్ము శ్రీనివాసులు రాయన్న సాగర్ పట్టణ ప్రధాన కార్యదర్శి దంతజు నవీన్ కడమంచి శివ అశ్విని పవన్ ఉందే కోటి అంజి ఉందే కోటి వెంకటేష్ భిస్తి శివ చిన్నరాయుడు వెంకటేష్ బాలరాజ్ విష్ణు మందడి మధు ప్రవీణ్ పాల్గొన్నారు.

**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** శనివారం రోజు,79 వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగావనపర్తి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు వనపర్తి పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు బచ్చు రాము తెలపడం జరిగింది మొదటగా మాత్మ గాంధీ కి పూలమాలేసి నివాళులు తెలపడం జరిగింది శనివారం రోజు శ్రీ శ్రీ కన్యకా పరమేశ్వరి అలయంలో 79 వ స్వాతంత్రం జెండా ఆవిష్కరణ ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఘనంగావేయడం జరిగింది. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు బచ్చు రామ్ మాట్లాడుతూ ఆర్యవైశ్య సోదరులకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది మనకు స్వాతంత్రం రాకముందు ప్రజలు కష్టాలు పడ్డారు చిత్రహింసలకు గురి చేశారు అప్పుడు గాంధీ మహాత్ముడు దేశ స్వాతంత్రం కొరకు ఎన్నో ఉద్యమాలు చేసి క్విట్ ఇండియా ఉద్యమం చేసి స్వాతంత్రం తెచ్చిన గాంధీ మహాత్ముడు వారి అడుగుజాడల్లో నడవాలని పిలుపునివ్వడం జరిగింది ఈరోజు మరి అదేవిధంగా రజాకార్లు మన దేశం మీద రజాకర్ మనహిందువుల పైన చేస్తున్న రు కాబట్టి ప్రతి ఒక్కరు ఐక్యతను ఉండాలని కోరడం జరిగింది దాదాపు వనపర్తి లో ఆర్యవైశ్యులు పదివేల జనాభా ఉన్నారు ఆర్యవైశ్యులు వనపర్తిలో ఒక తాటి పైకి వచ్చిమన యొక్క అమ్మవారి గుడి కాపాడాలకోర్డం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి అధ్యక్షులు వనపర్తి పట్టణ అధ్యక్షులు నాగబంది యాదగిరి జిల్లా అధ్యక్షులు పూరి బాలరాజు యువజన సంఘం బచ్చు వెంకటేష్ మహిళా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షురాలు పిన్నం వసంత వర్తకసంఘం అధ్యక్షుడు సుమన్ ఆవుపా కలకొండ శీను పెద్ద ఎత్తున ఆర్యవైశ్యులు మహిళలు పాల్గొనడం జరిగింది

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పలు గ్రామాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలలో చిన్నారులు స్వాతంత్ర సమరయోధుల వేషాదరణలతో ప్రజలను మెప్పించారు. పలు ప్రభుత్వ కార్యాలయాలలో అధికారులు జెండా ఆవిష్కరణను నిర్ణయించుకున్నారు. తాసిల్దార్ కార్యాలయం నందు ఎమ్మార్వో రాజు జెండా ఆవిష్కరణ చేయడం జరిగింది. సందర్భంగా ఆయన స్వాతంత్ర సమరయోధుల గురించి గొప్పగా సంబోధన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది, సింగల్ విండో చైర్మన్ జగన్నాథం నాయుడు,శ్రీహరి రాజు, పాత్రికేయులు తదితరులు పాల్గొనడం జరిగింది.

## పాఠశాలలో జెండావిష్కరణ చేసిన హెచ్ఎం




**కోస్గి మేజర్ న్యూస్ :** కోస్గి మండలంలోని సర్జఖాన్‌పేట ప్రభుత్వ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ప్రధానోపాధ్యాయుడు రవీందర్ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు స్వీట్లు పంచిపెట్టారు. పంద్రాగష్టు సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ వేశాధరనలతో ప్రభాతభేరి నిర్వహించారు. జాతీయ నేతలను స్మరిస్తూ నినాదాలు చేశారు.

## జాతీయ పథకాన్ని ఎగరవేసిన తహసిల్దార్ ఝాన్సీ రాణి



**మల్దకల్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో శుక్రవారం తహసిల్దార్ కార్యాలయంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఎమ్మార్వో ఝాన్సీ రాణి జాతీయ జెండాను ఆమె చేతుల మీదు గా ఎగరవేశారు. అంతక ముందు,గాంధీజీ,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చిత్రపటాలకి ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాల వేసి,నివాళు లర్పించారు. మండల ప్రజలకు 79 వ స్వాతంత్ర్య దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి, ఎంపీడీవో ఆంజనేయ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ వీరన్న, మాజీ సర్పంచ్ యాకోబు, మాజీ ఎంపిటిసి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీడీవో సిబ్బంది, తహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేసిన మాజీ జెడ్పి చైర్ పర్సన్ సరిత, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బి.ఎస్.కేశవ్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ సరిత క్యాంప్ వద్ద స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరిత. మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బి.ఎస్.కేశవ్. ఆవిష్కరించారు..అనంతరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత మాట్లాడుతూ, దేశ ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ప్రజా ప్రతినిదులు, నాయకులు,యువజన కాంగ్రెస్ నాయకులు, బీసీ, ఎస్సి, మైనార్టీ, ఎన్ఎస్.యూఐ మరియు అనుబంధ సంఘ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుల త్యాగఫలం స్వాతంత్ర దినోత్సవం

**- జాతీయ జెండాను ఆవిష్కరించిన జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్.**



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ గొంగళ్ళ రంజిత్ కుమార్ మహనీయులు మహాత్మా గాంధీ మరియు డాక్టర్.బి.ఆర్.అంబేద్కర్ గారి చిత్రపటాలకు పూజలు కార్యక్రమాలు నిర్వహించి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలకు 79వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు, జిల్లా నాయకులు రంగస్వామి వెంకట్రాములు, గద్వాల మండల నాయకులు గద్వాల మండల నాయకులు ఇంతియాజ్, కార్తీక్, రాజు, మల్దకల్, గట్టు, ధరూర్ మండలాల అధ్యక్షులు విష్ణు, బలరాం నాయుడు, నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు ప్రేమ్ రాజ్, అడవి ఆంజనేయులు మల్దకల్, ఆంజనేయులు, నాయకులు గోపాల్,చిన్న రాముడు, మీసాల కిస్టన్న,అవనిశ్రీ, లక్ష్మన్న,జగదీష్,దొడ్డన్న,వాసు,అంజి, గోవిందు తదితరులు పాల్గొన్నారు.

## సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.



**గద్వాల టౌన్ మేజర్న్యూస్:** సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా చేసే పోరాటాలే భారత స్వాతంత్రోద్యమ వీరులకు ఇచ్చే నిజమైన నివాళులని సీఐటీయు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ. వెంకటస్వామి వివి.నరసింహ అన్నారు. 79వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని సీఐటీయు కార్యాలయం, బజారు హామాలీలు, ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికులు ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు ఉప్పేర్ నరసింహ, హమాలీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు రంగన్న, బాలకృష్ణ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ కార్మికుల సంఘం అధ్యక్షులు మురళి, గోపి,కార్మికులు దౌలన్న, మజ్జిగ ఆంజనేయులు, దేవన్న, రామాంజనేయులు, విష్ణు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుక



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ వార్డు సభ్యుడు ఆదిరాజు అధ్యక్షత వహించగా మాజీ జెడ్పిహైస్కూల్ చైర్మన్ మేడిమాకుల శేఖర్ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతి విద్యా నిలయం విద్యార్థులచే ఆటపాటలతో సాంస్కృతి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పాఠశాల విద్యార్థులకు దూ రెడ్డి సురేందర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల, ప్రజా సంఘాల నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం రాధా కృష్ణ భవన్ వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘ మండల శాఖ జిల్లా అధ్యక్షుడు జే. రామచంద్రారెడ్డి పతాకాన్ని ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండలశాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి కార్యదర్శి యుగంధర్ రెడ్డి,నర్సయ్య, వార్డెన్ చెన్నయ్య, వేణుగోపాల్, పోలా శ్రీనివాసులు పాండు,తో పాటు పలువురు విశ్రాంత ఉద్యోగస్తులు పెద్ద సంఖ్యలో ఉపస్థితి అయ్యి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగినది.

### ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉప్పునుంతల మండలంలో



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, అంగన్వాడి కేంద్రాల్లో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండల రెవెన్యూ కార్యాలయంలో తాసిల్దారు ప్రమీల, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో మోహన్లాల్, పోలీస్ స్టేషన్లో ఎస్సై వెంకట్ రెడ్డి, మండల వ్యవసాయ కార్యాలయం వద్ద ఏవో కొర్ర రమేష్ నాయక్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ స్వప్న, ఎంఈఓ కార్యాలయంలో చంద్రశేఖర్, ప్రాథమిక సహకార బ్యాంకులో చైర్మన్ సత్తు భూపాల్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. వివిధ గ్రామ పంచాయతీల వద్దపంచాయతీ సెక్రటరీలు, పాఠశాలల్లో ప్రధానోపాధ్యా యులు, అంగన్వాడి సెంటర్లలో టీచర్లు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను స్మరించుకుంటూ, దేశభక్తి నినాదాలతో వేడుకలు జరిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, యువకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి దేశభక్తిని అలవర్చుకోవాలి



**కోడేరు, మేజర్ న్యూస్:** ప్రతి విద్యార్థి దేశభక్తి అలవర్చుకొని చక్కని నడవడికతో మెలగాలని కోడేరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవేని నరసింహులు అన్నారు. మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల లో 79వ, స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులను ప్రభావితం చేసే గొప్ప దేశభక్తి గేయం (మేజర్ చంద్రకాంత్ సినిమాలోనిది) విద్యార్థుల ముందు అభినయించి విద్యార్థులలో స్వాతంత్ర పోరాట వీరుల స్ఫూర్తిని కలిగించడానికి ప్రిన్సిపాల్ భగవేణి నరసింహులు నృత్య ప్రదర్శనతో చక్కని హవ భావాలతో విద్యార్థులను అలరించారు. ప్రతి విద్యార్థి స్వాతంత్ర పోరాట వీరుల స్ఫూర్తిని ఎప్పుడు మర్చిపోరాదని ఆయన గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులు కాబట్టి ప్రతి విద్యార్థి దేశభక్తి తో మెలిగి దేశసేవకు పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు ఉన్నారు.



**లింగాల, మేజర్ న్యూస్:** భారతదేశ 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం లింగాల మండలంలో ఘనంగా జరుపుకున్నారు. భరతమాత, స్వాతంత్ర సమరయోధుల జాతీయ నాయకుల వేషాధారణ తో విద్యార్థులు నిర్వహించిన ప్రభాతభేరి అందరికీ స్ఫూర్తిదాయకంగా నిలిచింది. లింగాలలోని పోలీస్ స్టేషన్ వద్ద జాతీయ జెండాను ఎగరవేయడంతో ప్రారంభమైన జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం ప్రభుత్వ కార్యాలయాలు, హాస్టల్లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఘనంగా జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ పాండు నాయక్, ఎంపీడీవో చంద్రశేఖర్, సింగిల్ విండో అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు వెంకటగిరి, ఎంఈఓ బషీర్ అహ్మద్, ఏవో అనిల్, సాంఘిక సంక్షేమ గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, హెచ్ డబ్ల్యూఓ లు బాలస్వామి, శివయ్య,మంగమ్మ, ఎస్ఓ శారద, మినీ బాలికల గురుకులం హెచ్ యం భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండా రెప్ప రెప రెపలు



**తెలకపల్లి మేజర్న్యూస్:** మండల వ్యాప్తంగా శుక్రవారం 79వ, భారత స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలపై గుఅధికారులు త్రివర్ణ పతాకం ఎగురవేసి జెండా వందనం చేశారు, మండల కేంద్రంలో పాఠశాలల విద్యార్థులు ప్రభాతవేరి నిర్వహించారు, ఊడల వద్ద సంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి ఆహుతులను నాకట్టుకున్నారు, అదేవిధంగా తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ జాకిర్ అలీ, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాసులు, పోలీస్ స్టేషన్లో ఎస్ఐ నరేష్, గ్రామపంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి భాస్కర్, సింగిల్ విండో కార్యాలయంలో చైర్మన్ భాస్కర్ రెడ్డి జాతీయ జెండా ఎగవేశారు, జండా వందనం కార్యక్రమాల్లో భాగంగా కాంగ్రెస్ మాజీ ఎంపీపీ బండ పర్వతాలు సింగిల్ విండో అధ్యక్షులు మామిళ్ళపల్లి యాదయ్య బొపెల్లి మాజీ ఎంపీటీసీ నిరంజన్రాజు కిరణ్ ఎల్ల స్వామి జిలాని రాము మల్లేష్ గుగ్గిల ప్రకాష్ నాయకులు అనిల్, అధికారులు, తాసిల్దార్ జాకిర్ అలీ ఎంపీడీవో శ్రీనివాసులు అనధికారులు, పుర ప్రముఖులు,యువకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**వంగూరు మేజర్ న్యూస్ :** మండలంలో శుక్రవారం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయం ముందు సంబంధిత అధికారులు జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలను నిర్వహించారు. తహసిల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ మురళీమోహన్ మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో బ్రహ్మచారి రైతు వేదిక ముందు వ్యవసాయ అధికారిని ప్రియదర్శిని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో డాక్టర్ శాంతాబాయి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు స్పెషలాఫీసర్ బ్రహ్మచారి పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్ఐ మహేష్ గౌడ్ ఈజీఎస్ కార్యాలయం ముందు ఏపీఓ శివ శంకర్ గౌడ్ మండల మహిళా సమాఖ్య కార్యాలయం ముందు అధ్యక్షురాలు నర్మదా జాతీయ జెండాను ఎగర వేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను జరుపుకున్నారు.




**ఐజ మేజర్న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మునిసిపాలిటీ పరిధిలోని అక్షర ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ యు.మహేందర్ ఆధ్వర్యంలో ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి మరియు స్వతంత్రం దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి జాతీయ జెండాను ఎగరవేశారు, ముందస్తు కృష్ణాష్టమి వేడుకల్లో విద్యార్థులు కృష్ణుడు,గోపికలు కుచేలుడు వేషధారణలో అలరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ పాఠశాల విద్యార్థిలకు స్వతంత్ర దినోత్సవ మరియు ముందస్తు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి గొప్పతనం,లీలల గురించి విద్యా ర్థులకు పాఠశాల ప్రిన్సిపాల్ వివరించారు. దేశ సంస్కృతి, సాంప్రదాయాలను మరవకుండా పండుగలు జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాఠశాల బృందం తదితరులు ఉన్నారు.

## రైతు సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

### - హాకా రైతు సేవా కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

### - ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్నచింతకుంట, మేజర్ న్యూస్:** రైతు సంక్షేమానికి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా ప్రభుత్వం అధిక నిధులు కేటాయిస్తూ పెద్దపీట వేసిందని దేవరకద్ర ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని లాల్ కోట గ్రామంలో హైదరాబాద్ అగ్రికల్చర్ కో-ఆపరేటివ్ సొసైటీ రైతు సేవా కేంద్రాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికై కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఆయన తెలిపారు. రైతులకు యూరియా కొరత లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుందని, ఎవరైనా కృత్రిమ సమస్య సృష్టిస్తే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.హాకా రైతు సేవా కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ప్రభుత్వ నిర్దేశించిన ధరలకే ఎరువులను అందిస్తారని ఆయన తెలిపారు. దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కథలప్ప, పార్టీ మండల అధ్యక్షులు నరేందర్ రెడ్డి, ముచ్చింతల సింగిల్ విండో చైర్మన్ ఉమామహేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గౌని గోవర్ధన్ రెడ్డి, నాయకులు వట్టెం శివకుమార్, తెలుగు వెంకటేష్, శివకుమార్ ,మాజీ సర్పంచ్ శ్రీనివాసులు, కావలి కృష్ణయ్య, వెంకటేష్ ,అహ్మద్ రైతు సేవ కేంద్రం యజమాని నరేష్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యతోనే సమాజం మార్పు

### - నూతన పాఠశాలను ప్రారంభించిన కలెక్టర్,ఎమ్మెల్యే.



**గద్వాల టౌన్ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని దౌదర్ పల్లి 7వ వార్డు పిల్లిగుండ్ల కాలనీలో ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక పాఠశాలను శుక్రవారం జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థుల చదువువల్ల భవిష్యత్తు ఉన్నత స్థాయికి ఎదుగుతుందని ప్రతి విద్యార్థి చదవడానికి తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్పించాలని కోరారు. పాఠశాలల ఏర్పాటు కొరకు విద్యారంగ అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రాధాన్యత కల్పిస్తుందని, ప్రతి ఒక్కరు ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని అత్యంత ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు, మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, జిల్లా సెక్టోరియల్ అధికారి హంపయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్ కురువ హనుమంతు, మాజీ జెడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జంబు రామన్ గౌడ్, గడ్డం కృష్ణారెడ్డి, పాఠశాలకు కేటాయించిన ఉపాధ్యాయులు, మండల విద్యాధికారి కార్యాలయ సిబ్బంది, పిల్లిగుండ్ల కాలనీ వాసులు బైరెడ్డి మధుసూదన్ రెడ్డి, నరేష్ గౌడ్, ప్రసాద ఆచారి, ఉప్పరి రాజు, గొల్ల మద్దిలేటి, అశోక్ తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి ప్రజాభవన్‌లో జెండా ఆవిష్కరించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

### - పట్నం మహేందర్ రెడ్డికి ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే. కాంగ్రెస్ శ్రేణులు



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై జాతీయ జెండాను శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి ఎగురవేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ 79 సంవత్సరాల స్వాతంత్ర భారతావనిలో కాంగ్రెస్ ప్రభుత్వమే నిరుపేదలకు అండగా నిలిచిందని నేడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు ఈ సందర్భంగా రాష్ట్ర జిల్లా నియోజకవర్గ ప్రజలకు ఆయన స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

# మహనీయుల అడుగుజాడల్లో నడవాలి

### - ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి





**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** దేశంకోసం ప్రాణాలర్పించిన మహనీయుల అడుగుజాడల్లో నడవాలనికల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా నియోజవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు.శుక్రవారం పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షేక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై స్థానిక స్థానిక నాయకులతో కలిసి ఎమ్మెల్యే జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జాతీయ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ శివరాం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు, అదేవిధంగా వ్యవసాయ మార్కెట్ యార్డులో మార్కెట్ చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరయ్యారు, జాతీయ జెండాను చైర్మన్ మనీలా సంజీవ్ యాదవ్ ఆవిష్కరించారు, తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ఇబ్రహీం జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వెంకట్రాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఆర్డీవో కార్యాలయంలో ఆర్డిఓ ఎంపీ, జనార్దన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆ సంఘ చైర్మన్ జనార్దన్ రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ శంకర్ నాయక్ జాతీయ జెండాన్ ఆవిష్కరించారు, పోలీస్ స్టేషన్లో డి.ఎస్.పి సాయిరెడ్డి వెంకటరెడ్డి, సీఐ నాగార్జున, ఎస్సై మాధవరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు, కోర్టు ఆవరణలో న్యాయమూర్తులు శ్రీదేవి, కావ్యలు జాతీయ జెండాను ఆవిష్కరించారు, వివిధ ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు, అదేవిధంగా ఉత్తమ వైద్యులకు ప్రశంస పత్రాలను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందజేశారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎజాస్, గోరటి శ్రీను, బాలు నాయక్, భాస్కర్ రెడ్డి, రమకాంత్ రెడ్డి, పుస్తకాల రాహుల్, పాండురంగారెడ్డి, సంతు యాదవ్, చిత్తారి శ్రీను, బొమ్మ ఆంజనేయులు, నేరటి చిన్న, నాని యాదవ్, రేష్మ బేగం, రహేన, లక్ష్మి, ఆరిఫ్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, దాస్య నాయక్, తదితరులు ఉన్నారు.

## వరద నీటి ఉద్ధృతి ఉన్నా ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలి

### - అధికారులను ఆదేశించినా ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట రూరల్ మేజర్ న్యూస్:** మూడు,నాలుగు రోజుల నుంచి భారీ వర్షాలు పడుతుండటంతో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఈ సందర్భంగా శుక్రవారం రోజు ఎంపీడీఓ కార్యాలయంలో ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది.ఎమ్మెల్యే మాట్లాడుతూ వరద నీటి ఉద్ధృతి ఉన్నా ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తంగా ఉంచాలనీ అధికారులను ఆదేశించారు. వర్షాలు కారణంగా ఆస్తినష్టం గానీ,ప్రాణ నష్టం లేకుండా అన్నీ జాగ్రత్తలు తీసుకోవాలని,వర్షాలు వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు అధికారులు అందుబాటులో ఉండాలనీ,ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని, ఏ పరిస్థితుల్లోనైనా తక్షణమే స్పందించాలని సూచించారు. అనంతరం మధానాపురం అండర్ పాస్ డ్రైనేజీనీ పరిశీలించినా మధుసూదన్ రెడ్డి. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మున్సిపాలిటీ సిబ్బంధులకు వేతనాలు రాకపోవడంతో నెల రోజుల క్రితం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి ఇచ్చినా మాట ప్రకారం ఆగస్టు 15 రోజు మున్సిపాలిటీ సిబ్బందులకు 24,57,533 రూపాయల చెక్కును అందజేశారు.చెక్కు అందుకున్నా మున్సిపాలిటీ సిబ్బంధులు మాట్లాడుతూ మాట నిలబెట్టుకున్న మనస్సున్నవాడు మా మధన్న అంటూ ఆనందం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ పల్లెపాకు ప్రశాంత్ పల్లెపాగా ప్రశాంత్, కొత్తకోట మండల అధ్యక్షులు బీచ్పల్లి యాదవ్, మున్సిపల్ కమిషనర్ సైదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మున్సిపాలిటీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** ప్రెస్ క్లబ్ ఆవరణలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని ప్రెస్ క్లబ్ అధ్యక్షులు నరేంద్ర చారి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలమూరు ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మొదటి సారి ప్రెస్ క్లబ్ లో ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.. ఈ కార్యక్రమం లో జర్నలిస్ట్ మిత్రులు అధిక సంఖ్య లో పాల్గొని ఐక్యత ను చాటడం ఆనందంగా ఉందన్నారు. ప్రెస్ క్లబ్ ఆధునికరణ కోసం కృషి చేస్తున్నామని ఇంకా చాలా అభివృద్ధి చేయాల్సి ఉందన్నారు... అదేవిదంగా జర్నలిస్ట్ ల సంక్షేమం కోసం కమిటీ పూర్తి స్థాయిలో కృషి చేస్తుందన్నారు.... ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జనరల్ సెక్రెటరీ నరేందర్ గౌడ్.. జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహా రెడ్డి, పెద్ద సంఖ్యలో జర్నలిస్ట్ లు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, కౌకుంట్ల, మిడ్జిల్, జడ్చర్ల
వనపర్తి జిల్లా : వనపర్తి, రూరల్, కొత్తకోట, అమరచింత, పాన్‌గల్, ఖిల్లఘణపురం,
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్, కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట, అమ్రాబాద్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757